శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త



# రాష్ట్రపతి పర్యటనకు నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** భారత ఉప రాష్ట్రపతి జగదీష్ ధన్కర్ జిల్లా పర్యటనకు ప్రోటోకాల్ నిబంధనల మేరకు పటిష్ట ఏర్పాట్లు చేయాల్సిందిగా జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నెల 17న భారత ఉప రాష్ట్ర పతి నెల్లూరు జిల్లా పర్యటన సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో సంబంధిత శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉప రాష్ట్రపతి పర్యటన కార్యక్రమంను ఎటువంటి లోటు పాట్లు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలన్నారు. ఉప రాష్ట్రపతి కార్యాలయ కార్యదర్శి ఆమోదం పొందిన కార్యక్రమం మేరకు ఎక్కడా ఎటువంటి మార్పులకు అవకాశం లేకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. పటిష్ట పోలీస్ బందోభస్తు ఏర్పాటుకు అవసరమైతే పక్క జిల్లాల నుండి సిబ్బందిని పిలిపించాలన్నారు. పోలీస్ కవాతు మైదానంలో మూడు హెలిప్యాడ్‌లను సిద్ధం చేయాలన్నారు. కాన్వాయ్ లోని వాహనాలు పూర్తి కండిషన్‌లో ఉండే విధంగా, అదేవిధంగా ఆధునిక సౌకర్యాలతో కూడిన ఆంబులెన్స్‌ను ఉంచాలన్నారు. పోలీస్ కవాతు మైదానం నుండి ఉపరాష్ట్రపతి కాన్వాయ్ బయలుదేరి వెంకటాచలం మండలంలోని అక్షర విద్యాలయం, స్వర్ణ భారత్ ట్రస్ట్‌లో కార్యక్రమం ముగించుకొని తిరిగి పోలీస్ కవాతు మైదానం చేరేంత వరకు వివిధ శాఖల అధికారులకు కేటాయించిన విధులను బాధ్యతతో సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ సమావేశంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్యతేజ, అడిషనల్ ఎస్పి సౌజన్య, డిఆర్‌ఓ లవన్న, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## టోకెన్ సిస్టంతో ప్రజలు అవస్థలు





**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరుగుతున్న ప్రజలు ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ సిస్టం పెట్టి ప్రజల్ని ఇబ్బంది పాలు చేశారు. జిల్లా నలుమూలల నుంచి ప్రజలు తెలియజేయాలని, మండలాల నుంచి మధ్యాహ్న భోజనాలు డబ్బాల్లో పెట్టుకుని కలెక్టర్ కార్యాలయంలోకి వస్తారు. ముందుగా ప్రోటోకాల్ ప్రకారం జిల్లా డిఆర్‌డిఏ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కౌంటర్లలో ప్రజలు వచ్చి అర్జీ రాయిచ్చి తమ సమస్య కౌంటర్ వెతుకొని మరి కిటికీ దగ్గర నిలబడితే సుమారు గంటన్నర పాటు తమ అర్జీని ఆన్‌లైన్ చేసి అర్జీదారుడు చేతికి ఇచ్చి తిక్కన ప్రాంగణంలో పెటట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అధికారులకు ఇవ్వాల్సిందిగా అక్కడ నుంచి పంపిస్తారు. వాళ్లు అది తీసుకొని ఇక్కడికి రాగానే ఇక్కడ మరల గేటు దగ్గరే పోలీసు వారు ఆపడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది గురియ్యారు. గత కలెక్టర్ హరినారాయణన్ అర్జీ తీసుకోవచ్చిన అర్జీదారులని తిక్కన ప్రాంగణంలో అర్జీదారుల కోసం వృద్ధుల కోసం కుర్చీలు కేటాయించి అర్జీదారులు కూర్చోవల్సిందిగా కోరేవారు. అలాగే అర్జీదారులకు టీ సదుపాయం కూడా అందించేవారు. 10 గంటలకు మొదలైన అర్జీదార్ల ప్రక్రియ, కొనసాగితే ఒంటి గంటకి పూర్తయి ఎక్కడి వాళ్ళు అక్కడికి వెళ్లి పోయే వాళ్ళు కానీ ఇవాళ పరిస్థితి చూస్తే అర్జీదారులు చాలా ఇబ్బంది పడే పరిస్థితి నెలకొంది. అర్జీదారుల కేటాయించిన షెడ్స్‌లో ఫ్యాన్లు కూడా పనిచేయకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడ్డారు. సుమారు 350 టోకన్లు ఈ రోజు అందివ్వడం జరిగింది. ఎక్కువ శాతం వృద్ధులు కావడంతో తిక్కన ప్రాంగణం బయట సోమవారం హడావిడి నెలకొంది. జిల్లా కలెక్టర్ ప్రజల ఇబ్బందులు తెలుసుకుని పరిష్కరించాలని కోరారు.

## ఘనంగా అంతర్జాతీయ యువజన దినోత్సవం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** యువతీ యువకుల స్ఫూర్తి ప్రధాత స్వామి వివేకానందులవారని, వారి జీవితం అన్ని తరాల వారికి అనుసరణీయమని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ కొనియాడారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో అంతర్జాతీయ యువజన దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వామి వివేకానందుల వారి చిత్రపటానికి జిల్లా కలెక్టర్ ఆనంద్ ఇతర అధికారులతో కలసి పూలమాలలు వేసి ఘనంగా నివాళి అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్వామి వివేకానంద ప్రభోదాలు నిత్య నూతనమని అన్ని తరాల వారికి, అన్ని వయసుల వారికి అనుసరణీయమన్నారు. ముఖ్యంగా యువతకు సానుకూల దృక్పథం అవసరమని, త్రికరణశుద్ధిగా నమ్మి కృషి చేస్తే సాధించాల్సిన లక్ష్యాన్ని చేరుకోవచ్చునని వివేకానందుల వారి జీవిత పాఠం అందరికీ ఆదర్శనీయన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి జాయింట్ కలెక్టర్ సూర్య తేజ, అడిషనల్ ఎస్పి సౌజన్య, డిఆర్‌ఓ లవన్న, జిల్లా బీసీ సంక్షేమ అధికారి వెంకటయ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎయిడ్స్‌పై అవగాహన కల్పించేందుకు రెండు నెలల పాటు మీకు తెలుసా ప్రచార కార్యక్రమం



**నెల్లూరు(వైద్యం), ఆగస్టు11 ప్రభాత వార్త :** హెచ్ఐవీ, లైంగికంగా సంక్రమించే అంటు వ్యాధుల గురించి సమాచారాన్ని అందిచేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందిచేందుకు రెండు నెలల పాటు మీకు తెలుసా ఇంటెన్సిఫైడ్ ఐఈసీ క్యాంపెయిన్ కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య ఆధ్వర్యంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్ అండ్ బీటీ ఆఫీసర్ డాక్టర్ ఎస్‌కే ఖాదర్ వలీ నేతృత్వంలో ఈ రోజు అనగా 12వ తేదీన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో సుమారు 200 మందితో ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పెంచలయ్య కార్యక్రమాన్ని ప్రారంభించారు. జనాభాలో హెచ్ఐవీ మరియు సుఖవ్యాధులు(ఎస్టీఐ)ల గురించి పరిజ్ఞానం అవగాహన కలిగించి తద్వారా ఎక్కువ మంది హెచ్ఐవీ పరీక్షలు చేసుకునేందుకు ముందుకొచ్చేలా నేకో ఆదేశాలకు అనుగుణంగా రాష్ట్రంలోని అన్ని జిల్లాలో అవగాహన కార్యక్రమాల్ని చేపడతారు. అనుమానం ఉన్న వారంతా సిగ్గు పడకుండా తప్పనిసరిగా రక్త పరీక్ష చేయించుకుని ఒక వేళ హెచ్ఐవీ పాజిటివ్ అని బయటపడితే ఏఆర్‌టీ సెంటర్లలో పేర్లను నమోదు చేసుకోవడం ద్వారా ఉచితంగా మందులు తీసుకుని ఈ వైరస్ నుంచి పూర్తిగా కోలుకుని ప్రాణాల మీదకు రాకుండా కాపాడుకోవచ్చని జిల్లా ఎయిడ్స్ నియంత్రణ విభాగం తెలియజేసింది. గ్రామ స్థాయిలో గ్రామ సభలు నిర్వహించి హెచ్ఐవీ ఎలా సోకుతుంది, ఎలా నివారించవచ్చు, వ్యాధి సోకిన వారి పట్ల ప్రేమతో కలిసిమెలిసి ఎలా జీవించాలనే విషయాల్ని తెలియజేస్తారు. గ్రామాధికారులు, విద్యార్థులు ఆరోగ్య కార్యకర్తలు ఈ సభల్లో పాల్గొంటారు. కళా ప్రదర్శనలు నిర్వహిస్తారు. సామాజిక మాధ్యమాల ద్వారా వీడియోలు, మీమ్స్, వంటి వాటి ద్వారా అవగాహన కల్పిస్తారు. పట్టణాల్లోని అతి జనసాంద్రత కలిగిన ప్రాంతాల్లో ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటి ప్రచారం చేస్తారు. గ్రూపు మీటింగ్‌లు పెట్టి హెచ్ఐవీ గురించి చర్చిస్తారు. హెచ్ఐవీ వ్యాధిగ్రస్తులతో మాట్లాడించి వారు ఎలా ఆరోగ్యంగా జీవిస్తున్నారో తెలియజేస్తారు. హెచ్ఐవీ బాధితుల పట్ల వివక్ష కనరపరచకుండా వ్యవహరిస్తే వారు కృంగిపోకుండా సంతోషంగా బతకవచ్చనే విషయాన్ని తెలియజేస్తారు. రెడ్ రిబ్బన్ క్లబ్‌ల ద్వారా విద్యార్థులు వారి స్నేహితులకు అవగాహన కార్యక్రమాలు చేపడతారు. వారి మిత్రులతో ఎవరైనా నడవడిక వేరుగా ఉంటే వారికి ప్రత్యేక కౌన్సిలింగ్ జరిగేలా చూస్తారు. ఈ రోజు జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

**నెల్లూరు(వైద్యం), ఆగస్టు11 ప్రభాత వార్త :** 13/08/2024 అనగా నేడు మంగళవారం 11 కె.వి రేబాల వారి వీధి ఫీడర్ నందు చెట్టకొమ్మల తొలగింపు కారణంగా రేబాల వారి వీధి, పప్పుల వీధి, స్టోన్ హౌస్ పేట మెయిన్ రోడ్డు లక్ష్మిపురం. ప్రకాష్ నగర్, విజయ గోపాల పురం పరిసర ప్రాంతాల్లో వరకు ఉదయం 9 గంటల నుంచి మధ్యహ్నాం 1.00 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుంది. వినియోగదారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని, అత్యవసర విభాగం వారు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని తెలియజేస్తున్నాము ఎమ్. శ్రీధర్, ఎగ్జిక్యూటీవ్ ఇంజనీర్ (ఈఈ). ఆపరేషన్, నెల్లూరు టౌన్ డివిజన్

# అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే చర్యలు తప్పవు

### నిర్థిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలి

### రీఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టిపెట్టండి : జిల్లా కలెక్టర్ ఆనంద్



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో ప్రజలు అందించే అర్జీల పరిష్కారంలో అలసత్వం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ ఆనంద్ అధికారులను హెచ్చరించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్థిష్ట గడువులోగా అర్జీలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అలాగే వచ్చిన అర్జీలే మళ్లీ మళ్లీ వస్తుంటే ఆ అర్జీదారుని విచారించి, సమస్య పరిష్కరించలేదని విచారణలో తేలితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అర్జీని పరిష్కరించలేకపోతే పూర్తి కారణాలను వెబ్ సైట్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలన్నారు. పెండింగ్ అర్జీలు, రిఓపెన్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించకపోతే చర్యలు తప్పవన్నారు. రీఓపెన్ అర్జీల విచారణకు, సాంకేతిక సమస్యల పరిష్కారానికి జిల్లా ప్రజాపరిషత్ సిఇవోను నోడల్ అధికారిగా నియమించామని కలెక్టర్ చెప్పారు. ఏవైనా సందేహాలు ఉంటే అధికారులు నోడల్ అధికారిని సంప్రదించాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ లవన్న, జడ్పి సిఈవో కన్నమ నాయుడు, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ కె. సాంబశివారెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య, ఇరిగేషన్ ఎస్‌ఈ కృష్ణమోహన్, డిటిసి చందర్, బీసి వెల్ఫేర్ అధికారి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిర్ణీత సమయంలోపు ప్రజా సమస్యలను పరిష్కరించండి : కమిషనర్ సూర్య తేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను(పి జి ఆర్ ఎస్)నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహజంచారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ సూర్య తేజ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్బంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుంచి అందుకున్న సమస్యలకు సత్వరమే పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్లో ఉన్న ఫిర్యాదుల స్థితిగతుపై విభాగాల వారీగా అధికారులతో సమీక్షించి వెంటనే సరిష్కరించాలని ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. కమాండ్ కంట్రోల్ విభాగం సిబ్బదిని సమన్వయం చేసుకుంటూ పారిశుద్ధ్య నిర్వహణ సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరిం గ్-6 టౌన్ ప్లానిం గ్-6, పబ్లిక్ హెల్త్-1, హైసింగ్ -8, మొత్తం 21 ఫిర్యాతులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగర పాలక సంస్థ అదనపు కమిషనర్ శర్మద, ఇంజనీరింగ్ ఎస్. ఈ సంపత్ కుమార్, ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ చైతన్య, సిటీ ప్లానర్ దేవి కుమారీ, మేనేజర్ ఇనాయత్తుల్లా ఇతర అన్ని విభాగాల అధికారు లు, సూపరింటెండెంట్ లు, సిబ్బంది పాల్గొన్నారు

# అభివృద్ధి, సంక్షేమం తెలుగుదేశం పార్టీలోనే..



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ఎన్నికల్లో ఇచ్చిన హామీలను క్రమం తప్పకుండా అమలు చేస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుకు సాగుతున్నారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. కోవూరు మండలం పడుగుపాడు పంచాయతీ ప్రాంతంలో ఇటీవల మినీ జాతీయ రహదారి 70 కోట్ల వ్యయంతో ఆధునీకరణ పనులు చేసిన నేపథ్యంలో సోమవారం రాత్రి సెంట్రల్ లైటింగ్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన కొలది రోజులకే ఇచ్చిన మాటకు కట్టుబడి పింఛన్ల పెంపుదల చేయడమే కాకుండా ఆగస్టు 15 నుంచి అనాన క్యాంటీన్‌ల ప్రారంభానికి ముఖ్యమంత్రి ఇది వరకే ఆదేశాలు కూడా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ మినీ జాతీయ రహదారి ఆధునీకరణ పనులతో సెంట్రల్ లైటింగ్ కారణంగా ఈ ప్రాంతానికే నూతన వెలుగులు వచ్చాయన్నారు. గత ప్రభుత్వం కేవలం బటన్ నొక్కుడు తప్ప అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టిన దాఖలలు లేవన్నారు. కోవూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనింపజేయడమే తమ ప్రధాన లక్ష్యమన్నారు. ఆదిశగా అడుగులు వేసేందుకు చర్యలు చేపడుతున్నామన్నారు. అంతకుముందు పడుగుపాడు ఊరి పొలిమేర నుంచి పార్టీ నాయకులు, కార్యకర్తలు, మేళతాళాలు, మంగళవాయిద్యాల మధ్య పూలవర్షం కురిపిస్తూ స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హైవే డీఈ అనిల్ కుమార్, జిల్లా టీడీపీ ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి, లేగుంటపాడు సర్పంచ్ రాజగోపాల్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు సీహెచ్ పెంచలయ్య, వి. సుబ్బానాయుడు, కోడూరు కమలాకర్‌రెడ్డి, దువ్వూరు కళ్యాణ్‌రెడ్డి, ఆవుల వాసు, , శ్రీనివాసులు, బీజేపీ నాయకులు రాఘవేంద్ర, చక్రవర్తి, సుబ్బారావు, జనసేన నేతలు శ్రీనివాసులురెడ్డి, అల్తాఫ్ మున్వర్ బాషా, బాబి, పవన్, తదితరులు ఉన్నారు.

# జొన్నలగడ్డ వారి దేవరకొలుపులో పాల్గొన్న ఎమ్మెల్యే ఇంటూరి





**కందుకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** గుడ్లూరు మండల కేంద్రంలో సోమవారం జొన్నలగడ్డ వారి దేవరకొలుపు కార్యక్రమంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనకు నిర్వాహకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన చెన్నకేశవ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వంశస్థులు మరియు గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం, పువ్వాడి వేణు, రావూరి వేణు, పారా జనార్ధన్, చెన్నారెడ్డి, మహేష్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

# విద్యార్థినులతో హర్‌ఘర్ తిరంగా ర్యాలీ

### జెండా ఊపి ర్యాలీ ప్రారంభించిన సబ్ కలెక్టర్ జి.విద్యాధరి



**కందుకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఆజాదికా అమృత్ మహోత్సవ్ హర్ ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా సహకార శాఖ ఆధ్వర్యంలో స్థానిక బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు, విద్యార్థినులతో సోమవారం కందుకూరులో ర్యాలీ నిర్వహించారు. సబ్ కలెక్టర్ జి.విద్యాధరి సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద జెండా ఊపి ఈ ర్యాలీని ప్రారంభించారు. అనంతరం ఈ ర్యాలీ పోస్టు ఆఫీసు సెంటర్ వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు కొనసాగింది. ర్యాలీ దారి పొడవునా విద్యార్థులు, విద్యార్థినులు హర్‌ఘర్ తిరంగా నినాదంతో హోరెత్తించారు. సహకార అధికారులు కే.రవిచంద్రారెడ్డి, కేవీ సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు నరసింహమూర్తి, డిప్యూటీ తహశీల్దార్లు వి.బ్రహ్మయ్య, కే.లక్ష్మీ ప్రసన్న, రెవెన్యూశాఖ ఉద్యోగులు, పీడీసీసీ బ్యాంకు సిబ్బంది, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల సిబ్బంది కార్యక్రమంలో పాల్గొన్నారు.

# జల్ జీవన్ మిషన్ పథకం అక్రమాలపై విచారణ చేపట్టాలి

### బిజెపి నేతల డిమాండ్



**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కావలి డివిజన్ పరిధిలో జల్ జీవన్ విషయం పథకంలో అనేక అక్రమాలు జరిగాయని వెంటనే విచారణ చేపట్టాలని బిజెపి నేతలు డిమాండ్ చేశారు. సోమవారం బిజెపి కావలి పట్టణ అద్యక్షుడు కుట్టుబోయిన బ్రహ్మానందం ఆధ్వర్యంలో ఆర్‌డిఓ కార్యాలయంలో జరిగిన ప్రజావిజ్ఞప్తుల దినోత్సవంలో అధికారులను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బ్రహ్మానందం మాట్లాడారు. గత వైసిపి పాలనలో ఈ పథకం అమలులో అనేక అక్రమాలు జరిగాయన్నా రు. ఈ పథక అమలులో ఎఇలు, డిఇలు పరిధిలో అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. కాంట్రాక్టర్లు అధికారులతో కుమ్మక్కై ఈ పథక లక్ష్యాన్ని నిర్వీర్యం చేశారని దుయ్యబట్టారు. కేంద్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా ప్రతి ఇంటికి మంచినీరు అందించాలన్న లక్ష్యంతో జల్ జీవన్ పథకం పేరుతో వేలాదికోట్ల రూపాయలు వెచ్చించడం జరిగిందన్నా రు. ఈ పథకాన్ని పూర్తిస్థాయిలో అమలుచేయడం లో అధికారులు, కాంట్రాక్టర్లు ఘోరంగా విఫలమ య్యారని దుయ్యబట్టారు. కావలి డివిజన్‌లోని బోగో లు మండలం నాగులవరం, బిట్రగుంట గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను పరిశీలిస్తే అక్రమాలు బయటపడతాయన్నారు. జలజీవన్ మిషన్ పథకం అమలు, అక్రమాలపై వెంటనే విచారణ చేపట్టాలని భారతీయ జనతాపార్టి డిమాండ్ చేస్తుందన్నారు. బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి మంద కిరణ్‌కుమార్, పట్టణ ఉపాధ్యక్షులు కోడూరు మురళిక్రిష్ణ, కిసాన్ మోర్చ పట్టణ అద్యక్షుడు తూమాటి తిరుపతిస్వామి, దేవండ్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## లీకేజీలు ఉంటే వెంటనే అరికట్టాలి



కోవూరు,ఆగస్టు 12 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో ఎక్కడా కూడా మంచి పైప్‌లైన్‌కు లీకేజీలు ఏర్పడితే యుద్ధప్రాతిపదికన వాటికి మరమ్మతులు చేసేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ లీలాప్రకాష్, ఏఈలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులకు మంచినీటి పైప్‌లైన్ లీకేజీలు, పారిశుధ్య తదితర విషయాలపై అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎక్కడైనా మంచినీటి పైప్‌లైన్‌కు లీకేజీలు ఉన్నా రక్షిత నీటి పథకాలకు క్రమం తప్పకుండా క్లోరినేషన్ చేయాలన్న ఈ కార్యక్రమాన్ని యుద్ధప్రాతిపదికన చేపట్టేలా తగు దృష్టి పెట్టాలన్నారు. ఈ సమీక్షలో ఏఈలు జగదీష్, రమేష్, వినయ్, తదితరులు ఉన్నారు.

## సర్దుబాటు ప్రక్రియలో ఉపాధ్యాయ సంఘాల సూచనలు పరిగణనలోకి..



కోవూరు,ఆగస్టు 12 ప్రభాతవార్త : ఉపాధ్యాయుల పని సర్దుబాటు ప్రక్రియ పాఠశాల విద్యాశాఖ చేపడుతున్న నేపథ్యంలో దీనికి సంబంధించి ఉపాధ్యయ సంఘాల సూచనలను పరిగణనలోకి తీసుకోవాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘాల సమాఖ్య ఆధ్వర్యంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి రహీమ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సమాఖ్య నేతలు మాట్లాడుతూ జీవో నెంబర్ 117, 128 ద్వారా కాకుండా 2020లో విడుదల చేసిన జీవో నెంబర్ 53 ప్రకారం పని సర్దుబాటు చేయాలన్నారు. ఈ సర్దుబాటు ప్రక్రియలో సీనియర్లకు విల్లింగ్ అవకాశం కల్పించాలన్నారు. సీనియారిటీ లెక్కించే సమయంలో ప్యానెల్ నెంబర్ లేదా ర్యాంక్‌ను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఈ సర్దుబాటు ప్రక్రియను మండల, డివిజన్ స్థాయి వరకే పరిమితం చేయాలన్నారు. 70 శాతం పైబడి అంగవైకల్యం కలిగిన ఉపాధ్యాయులకు పని సర్దుబాటు ప్రక్రియ నుంచి మినహాయింపు ఇవ్వాలన్నారు. విద్యార్థుల సంఖ్య ఆధారంగా మాత్రమే పీఈటీలను అదే మండలంలో పని సర్దుబాటు చేయాలని ఈ సందర్భంగా వారు వినతిపత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బీటీఏ అధ్యక్షుడు ఎస్. బాబు, ఎంపీ నరసింహులు, యూటీఎఫ్ నుంచి ఎస్. వెంకటేశ్వర్లు, ఏపీటీఎఫ్ నుంచి సయ్యద్ జుల్ఫికర్ ఆలీ, జీటీఏ నుంచి ఎన్. ప్రసాద్, రోపా నుంచి ఎస్. మహేష్‌లు ఉన్నారు.

## వంద రోజుల్లో లక్ష్యాలు పూర్తి కావాలి



కోవూరు,ఆగస్టు 12 ప్రభాతవార్త : కోవూరు మండలంలోని అన్ని గ్రామాల్లో వంద రోజుల్లో హౌసింగ్ లక్ష్యాలు నూరుశాతం పూర్తయ్యేల ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ఎంపీడీవో శ్రీహరి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో సోమవారం గృహ నిర్మాణాలకు సంబంధించి ఇంజనీరింగ్ అసిస్టెంట్లు , డ్వామా ఫీల్డ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వంద రోజుల్లో 901 గృహాలు పూర్తి చేయాలనే లక్ష్యంగా నిర్ణయించడం జరిగిందన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద 90 రోజుల పని దినాలు కూలీలకు కల్పించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఈ సందర్భంగా ఇంజనీరింగ్ అసిస్టెంట్ల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈ సమీక్షలో మండల గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, డ్వామా ఏపీవో సుబ్బారావు,ఉన్నారు.

## విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి



**రాపూరు,ఆగస్టు12ప్రభాతవార్త** విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని రాపూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి కోరారు. రాపూరులోని సి.వి.కె.ప్రభుత్వ జూనియర్ కళాశాలో విద్యార్థులకు ఆయన సోమవారంప్రభుత్వం అందించిన పుస్తకాలు,నోట్సులు,బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,విద్యాశాఖా మంత్రి నారాలోకేష్‌లు ఇంటర్ విద్యార్థులకు పుస్తకాలు,బ్యాగులు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ప్రతి విద్యార్థి కష్టపడిచదివి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని కోరారు. కళాశాలలో విద్యార్థులకు అవసరమైన అన్ని వసతులు వెంకటగిరిఎమ్మెల్యే కురుగోండ్ల రామకృష్ణ దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండలనాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, మూరంరెడ్డి మధుసూధన్ రెడ్డి,పచ్చిగళ్ల రత్నం షేక్ ముక్తియార్,రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ, చింతగుంట రాజా,జనసేన నాయకురాలు కొండాపురం కస్తూరి,కళాశాల ప్రిన్స్‌పాల్,ఆధ్యాపకులు, విద్యార్థినీ,విద్యార్థులు వున్నారు.

## జిఓ నెం.117ను రద్దుచేయాలంటూ యంఇఓకు ఫ్యాప్టో వినతి



రాపూరు,ఆగస్టు12ప్రభాతవార్త విద్యాశాఖలో అసంబద్ధ జిఓ అయి న 117ను రద్దు చేసి ఆ తరువాత వర్క్ అడ్జస్టమెంట్ జరపాలని రా పూరుమండల ఫ్యాప్టో తరపున మండల విద్యాశాఖాధికారులు గుం డవోలు శ్రీనివాసులు,షేక్ జిలానీ బాషాలకుసోమవారంవినతి పత్రం సమర్పించారు. జిఓ నెం.117 ను రద్దు చేసి జిఓ నెం.53ను అనుస రించి ఉపాధ్యాయుల హేతుబద్దీకరణజరపాలని ఆ వినతి పత్రంలో కోరారు.మండల ఫ్యాప్టో నాయకులు ఎస్.డి.అక్రమ్,రాపూరుశ్రీనివాసులు, బాలప్రసాద్,యమున,షేక్. ఎం.గౌస్ మోహిద్దీన్,నెముద్దీన్,వర్క్ అడ్జెస్టమెంట్ అవుతున్న ఉపాధ్యాయినీ, ఉపాధ్యా యులు వున్నారు.

## రాపూరులో విజయవంతంగా మాదిగల విజయోత్సవ సభ



**రాపూరు,ఆగష్టు12ప్రబాతవార్త** మండల కేంద్రమైన రాపూరు యంపీడీఓ కార్యలయం ఆవరణలో నిర్వహించిన మాదిగల విజయోత్సవసభ విజయవంతం అయినట్లు ఎమ్మార్పిఎస్ అధికార ప్రతినిధి గోవిందు రంగయ్య తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల మాదిగల పోరాటం ఎస్సీ వర్గీకరణ అయినా మాదిగల చిరకాల కోరిక ఆకాంక్ష ఈ ఏడాది ఆగష్టు 1వ తేదిన నేరవేరిందన్నారు. ఈ సందర్బంగా ఎస్సీ వర్గీకరణలో అమరులైన వారికిఈ సభలో నివాళులర్పించారు.ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ అలుపెరగని పోరాటంతోనే ఈవర్గీకరణ సాధ్యమైనట్లు ఆయన తెలిపారు. ఆయనకు మాదిగ జాతి యావత్తూ రుణపడి వుంటుందన్నారు.అంతకు ముందు ప్రదానమంత్రి నరేంద్ర మోడీ,ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపకుడు మంద కృష్ణ మాదిగ చిత్రప టాలకుపాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ ఛైర్మన్ చిగురుపాటి ప్రసన్న ,బిజెపి వెంకటగిరినియోజకవర్గం ఇన్‌చార్జ్ యస్.యస్.ఆర్ నాయుడు,జనసేన నాయకురాలు కొండాపురం కస్తూరి,టిడిపి మహిళానాయకురాలు కూనిపోగు సంపూర్ణమ్మ, పోట్టేళ్ల పెంచల స్వామి, బిజెపి రాపూరు మండల అధ్యక్షుడు దూడల పెంచల య్య,శ్రీనయ్య,అంకయ్య,పెద్ద ఎత్తున మండలంలోని ఎమ్మార్పిఎస్ నాయకులు,కార్యకర్తలు వున్నారు.

## ఏపీ ఖనిజ ఉత్పత్తి, ప్రాసెసింగ్ పరిశ్రమల ఆధ్వర్యంలో కలెక్టర్‌కి వినతి పత్రం



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త** ; ఖనిజ ఉత్పత్తి, ప్రొసెసింగ్ పరిశ్రమల సమూహం, నిర్వహిస్తున్నా ఫెల్డ్‌స్పార్, క్వార్జ్, మైకా, ఉత్పత్తి, ప్రొసెసింగ్ కోసం గనులు, బాల్ మిల్లులు, గ్రిట్ మిల్లులు వర్మిక్యులైట్ ఖనిజాలు స్థానిక గనుల నుండి వీటిని సక్రమంగా సేకరించి ఉత్పత్తులను సరఫరా చేస్తూ భారతదేశంలోని వివిధ పరిశ్రమలు, అనేక దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. లైసెన్స్ మంజూరు చేసిన తేదీ నుండి, వ్యాపార కార్యకలాపాలను ఎలాంటి విరుద్ధంగా లేకుండా నిర్వహిస్తు లైసెన్స్ యొక్క షరతులు ప్రకారం ఏపి మైనింగ్ శాఖ ద్వారా ఎండిఎల్ పోర్టల్ 12 జులై 2024 నుండి నిష్క్రయం చేయబడింది. అప్పటి నుంచి నెల్లూరులో మినరల్ ప్రాసెసింగ్ మైన్స్, స్మాల్ స్కేల్ ఇండస్ట్రీస్ జిల్లా ఉత్పత్తి, గ్రైండింగ్ ఆగిపోయింది. ఫలితంగా మొత్తంవ్యాపారం నిలిచిపోయింది. ఎపిఎండిఎల్ పోర్టల్‌లోని దాని ఎండిఎల్‌లు సులభతరం చేసుకోవడానికి ఇవ్వబడింది. ఎక్స్పోర్ట్ ద్వారా చైనాకు మైకా క్వార్జ్ ఎగుమతుల చట్టవిరుద్ధ కార్యకలాపాలపై విచారణకు నియమించబడిన అధికారులు గత ఏడాది కాలంగా ఆసక్తిని పెంచుకున్నా, అనిశ్చితి నెలకొంది లేదో తెలియదు అవి తెరవబడతాయి అవి ఎప్పుడు తెరవబడతాయి తెలియని పరిస్థితి మేము పేర్కొన్న చట్టవిరుద్ధమైన కార్యకలాపాలలో పాల్గొనప్పటికీ తీవ్రంగా బాధపడుతున్నారు. ఇవి చట్టబద్ధమైన మైనింగ్ కంపెనీలు, చిన్న తరహా పరిశ్రమలు, అవి కొనసాగించలేవు ఇకపై ఉత్పత్తి లేకుండా కష్టాలను తగ్గించాలని ప్రభుత్వాన్ని అభ్యర్థించండి. పరిశ్రమ చాలా వెంటనే మేము వేతనాలు, జీతాలు, కనీస విద్యుత్ రూపంలో భారీ నష్టాలను చవిచూస్తున్న ఛార్జీలు, నిర్వహణ, ఇతర ఓవర్ హెడ్‌లు, ప్రభుత్వం నిలిపివేసినప్పటికి మొత్తం మైనింగ్ రంగం యొక్క కార్యకలాపాలు, విద్యుత్ శాఖ మాకు కనిష్టంగా వసూలు చేస్తోంది. విద్యుత్ చార్జీలు అలాగే స్థిర ఎండి ఛార్జీలు, ఇప్పటికే డిఎంజిని అభ్యర్థించామని పేర్కొనడం సరికాదు. పరిశోధనలు జరిగే వరకు ఫెల్డ్‌స్పార్, మైకా, వర్మిక్యులైట్ వంటి ఖనిజాలను విడుదల చేయడానికి పూర్తయింది. కానీ ఇప్పటి వరకు ఎలాంటి చర్యలు చేపట్టలేదు. కలెక్టర్ ఈ విషయంలో జోక్యం చేసుకుని అవసరమైన విధంగా చేయవల్సిందిగా కోరారు. ఖనిజ ఆధారిత పరిశ్రమ ఈ రకమైన పరిస్థితులకు లోబడి ఉండదు. ఇది భవిష్యత్తులో ఉత్పత్తి, ఆదాయాన్ని కూడా ప్రభావితం చేస్తుందని తెలిపారు.

## ఒకే సంవత్సరంలో ఇంటర్మీడియట్



**వింజమూరు,ఆగస్ట్12,ప్రభాతవార్త** : ఓపెన్‌స్కూల్ విద్యావిధానం ద్వారా 10 వ తరగతి, ఇంటర్మీడియట్ ఒకే సంవత్సరం పూర్తిచేసుకునేందుకు అవకాశం ఉందని ఇన్‌ఫాంట్‌జీసెస్ కరస్పాండెంట్ ఎస్.ఐజాక్ తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓపెన్ స్కూల్ విద్యావిధానం ద్వారా 10వ తరగతితో సమానమైన ఓపెన్‌స్కూల్ సొసైటీ అందిస్తున్న సర్టిఫికేట్ అన్ని ప్రభుత్వ ఉద్యోగాలకు అర్హులన్నారు. ప్రమోషన్లు కూడా పొందవచ్చన్నారు. గ్రామ వాలంటీర్లు, ఆశవర్కర్లు, డ్రైవింగ్ లైసెన్స్, అంగన్‌వాడీ ఉద్యోగాలకు ఉపయోగకరమన్నారు. ఒకే సంవత్సరం ఇంటర్మీడియట్ బైపిసి, ఎంపిసి, ఎంఇసి, సిఇసి , హెచ్ఇసి, ఇంగ్లీష్‌మీడియం, తెలుగు మీడియంలో విద్యను అభ్యసించవచ్చన్నారు. రెగ్యులర్ ఇంటర్‌తో ఒకే సంవత్సరం ఇంటర్మీడియట్ సమానమన్నారు. ఈకోర్సు పూర్తిచేసిన వారు అన్ని ఎంట్రన్స్ టెస్టుల్, రెగ్యులర్ డిగ్రీ , ఇంజనీరింగ్ కోర్సులకు అర్హులన్నారు. 10వ తరగతి పాసయినవారు ఇంటర్‌లో చేరవచ్చన్నారు. సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారు కనీస విద్యార్హత కావాలనుకున్నవారికి ఆసక్తి ఉన్నా తగినంత విద్యార్హత లేదని చింతించే వారికి సువర్ణ అవకాశమన్నారు. ఓపెన్ స్కూల్‌లో చేరాలనుకునేవారు 10వ తరగతికి 14సంవత్సరాల వయసు ఉండాలన్నారు. ఎటువంటి విద్యార్హత లేకున్నా జనన ధృవీకరణ పత్రం , రికార్డ్‌సీట్, బదిలీ సర్టిఫికేట్‌తో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. 15సంవత్సరాల వయసు కలిగిన ఓపెన్‌స్కూల్ విధానంలో ఇంటర్‌లో చేరవచ్చన్నారు. పాసయిన తర్వాత రెగ్యులర్ డిగ్రీని పూర్తిచేయవచ్చన్నారు. కావున ఆసక్తి కలిగిన వారు తమ వద్ద సర్టిఫికేట్లతోపాటు ఆధార్ జెరాక్స్, పాస్‌ఫోటోలు జతచేయాలన్నారు. దరఖాస్తు చేసుకున్న వారికి ఉచితంగా పుస్తకాలు అందజేస్తారన్నారు. రెండవ శనివారం, ఆదివారం క్లాసులు ఉంటాయన్నారు. ఆగస్ట్ 27లోపు దరఖాస్తు చేసుకోవాలన్నారు. అదనపు రుసుముతో సెప్టెంబర్ 4వరకు సమయం ఉందన్నారు.

## 17న వాయిదా పడ్డ పాఠశాలలకు ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహణ

**సైదాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త** మండలంలో ఈనెల 8వ తేదీన ఎస్ఎంసీ ఎన్నికలకు సంబంధించి సైదాపురం జడ్పీహైస్కూల్, రాగనరామాపురం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలు కోరం లేనందున వాయిదా పడ్డాయి. దీంతో ఈ రెండు పాఠశాలలకు 10వ తేదీన నోటిఫికేషన్ ఇవ్వడం జరిగిందని ఎంఈఓ దయాకరరావు తెలిపారు. దీంతో 17వ తేదీన రెండు పాఠశాలలకు ఎస్ఎంసీ ఎన్నికలు జరుగుతాయని ఆయన అన్నారు.

## గ్రామ పంచాయతీల అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం



**వరికుంటపాడు,ఆగష్ట్12,ప్రభాతవార్తః** ఆంధ్రప్రదేశ్‌లో వున్న గ్రామ పంచాయతీలను మరింత అభివృద్ధి చేయడమే ప్రభుత్వ అక్ష్యమని జట్‌పిటిసి సభ్యులు రావెళ్ళ నాగేంద్ర అన్నారు.సోమవారం స్థానిక ఎంపిడిఓ కార్యాల యంలో ఎంపిడిఓ తోట వెంకటకృష్ణకుమారి ఆద్వర్యంలో సర్పంచ్‌లు, పం చాయతి కార్యదర్శులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో జట్‌పిటిసి రావెళ్ళ నాగేంద్ర పాల్గొని గాంధీజి,అంబేత్కర్‌చిత్ర పటాలకు పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం జ్యోతి ప్రజ్వలనచేసి శిక్షణాతరగతులను ప్రారంభించారు.ఈసందర్భంగ ఆయనమాట్లాడుతు పంచాయతి అభివృద్ధి ప్రణాళికలు అమలుపై శిక్షణా తరగతులు నిర్వహించడం గొప్ప పరిణామమని కొనియాడారు.రానున్న రోజుల్లో గ్రామ స్వరాజ్యం ఏర్పడు తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. ఇఒపిఆర్‌డి సికిందర్,సర్పంచ్‌లు,కార్యదర్శులు పాల్గొన్నారు.

## బెల్ట్ షాపులను అరికట్టండి



**వరికుంటపాడు,ఆగష్ట్12,ప్రభాతవార్తః** మండలంలోని విరువూరు గ్రామ పంచాయతి పరిధిలో బెల్ట్ షాపులలో విచ్చల విడిగ మద్యం అమ్మకాలు చేస్తున్నారంటు ఆగ్రామానికి చెందిన మహిళలు మండల బిజెపి పార్టీ నాయకులతో కలసి ఎస్ఐ తిరుపతయ్యకు సోమవారం వినతిపత్రం అందజేశారు .రాత్రి పగలు అన్న తేడాలేకుండ మద్యం దుకాణాలతో విరువూరు కళకళలాడు తుందని మందుబాబుల ఆగడా లు తట్టుకోలేక పోతున్నామంటు మహిళలు ఆందోళన వ్యక్తంచేశారు.కాబట్టి వెంటనే స్పందించి ఈబెల్ట్ షాపులను అరికట్టాలని వారు కోరారు.ఈకార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షుడు ఏనుగు ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## యంపీడీఓగా గంగయ్య అందించిన సేవలు ఎనలేనివి



**రావూరు,ఆగష్టు12ప్రభాతవార్త** రాపూరు మండల అభివృద్ధి అధికారిగా గంగయ్య అందించిన సేవలు ఎనలేనివని పలువురు వక్తలు,అది కారులుపేర్కొన్నారు. ఎన్నికల ముందు బదిలీపై చిత్తూరు జిల్లా నుండి రాపూరుకు వచ్చిన యంపీడీఓ గంగయ్య ప్రభుత్వ ఆదేశాల మేరకు తిరిగి సోంత జిల్లాకు బదిలిమీద వెలుతున్న సందర్భంగా సోమవారం రాపూరు మండల ప్రజాపరిషత్ కార్యలయం ఆవరణలో యంపీపీ కుమ్మరిగుంట ప్రసన్న ఆధ్వర్యంలో ఆయనకు సన్మాన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు,అధికారులు యంపీడీఓగా నాలుగు నెలల కాలంలో ఆయనఅందించిన సేవలను కోనియాడారు. యంపీడీఓగా అందరికి అందుబాటులో వుంటూ పార్టీలకు అతీతంగా ప్రజలకు విదినిర్వహణలో మంచి సేవలు అందించి మంచి అధికారిగా పేరు తెచ్చుకున్నారన్నారు. తన వద్దకు వచ్చినప్రతి సమస్యకు ఆలోచనతో ఎవరికి ఇబ్బందులు లేకుండా పరిష్కరించడంతో పాటు ఉన్నతాధికారుల ఆదేశాలను ఎప్పటికప్పుడు పాటిస్తూ నిర్ధిష్ట సమయంలో వాటిని పూర్తి చేసేవాడని అన్నారు. అనంతరం ఆయనకు శాలువాకప్పి,పూలమాలలు,బోకేలు,తో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉపాధ్యక్షురాలుచిగురుపాటి ప్రసన్న, తహశిల్ధార్ యం. శ్యామసుందర రాజు,టిడిపి మండల ఆద్యక్షుడు దందోలు వెంకటేశ్వర రెడ్డి,రాపూరు సర్పంచ్ భూపతి జయమ్మ,టిడిపి నాయకులు నల్లవడ్ల వెంకటరమణా రెడ్డి, పచ్చిగళ్ల రత్నం,ఎందోటికోటి నాయుడు,షేక్ ముక్తియార్,ఎస్‌డి ఖాజా, మూరంరెడ్డి మదుసూధన్ రెడ్డి,మండల కోఆప్షన్ సయ్యద్, చింతగుంటరాజా,మాజీ యంపీపీ ఇసళ్ల సూర్యప్రాష్,జనసేన నాయకురాలు కొండాపురం కస్తూరి,డిప్యూటీ తహశిల్దార్ సురేఖ,మండల విస్తరణాధికారి శ్రీనివాసులు,యంపీడీఓ కార్యలయం సినీయర్.జూనియర్ సహాయకులు పి.చంద్రశేఖర్,ఉదయిని, ఇరిగేషన్ ఎఇ సర్ధార్,యంఇఓలు గుండవోలు శ్రీనివాసులు,షేక్ జిలానీ, ఆర్‌డబ్యాఎస్ ఎఇ అంజనేయులు,మండలంలోని అన్ని పంచాయితీల కార్యదర్శులు,సచివాలయం సిబ్బంది,వివిద రాజకీయ పార్టీలకు చెందిన నాయులు వున్నారు.

## విద్యాప్రదాత, మానవతావాది డిఆర్



**కావలిరూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త** విశ్వోదయ వ్యవస్థాపకులు, స్వర్గీయ డాక్టర్ దొడ్లరామచంద్రారెడ్డి (డిఆర్) విద్యా ప్రదాత, మానవతావాదిఅని వారు సమాజానికి చేసిన సేవలు అమూల్యమైనవని కావలి మాజీ మున్సిపల్ ఛైర్మన్ నగళ్ల శ్రీనివాస కిరణ్ తెలియచేశారు. డిఆర్ విశ్వోదయ సేవాసమితి ఆధ్వర్యంలో కావలి వెంగళరావునగర్‌లోని సమితి కార్యాలయంనందు సోమవారం డిఆర్‌పేరుమీద అరవైమంది నిరుపేదలకు ఆరవైవేలరూపాయలు విలువచేసే బియ్యం, వంటింటి సరుకులు, అరవైరూపాయలు నగదును పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా నగళ్ల శ్రీనివాస కిరణ్ పాల్గొని మాట్లాడారు. డిఆర్ మార్గంలో కళాశాలలు, సేవకార్యాక్రమాలు నిర్వహిస్తున్న దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, దొడ్ల విధ్యాధర్ కుమార్ రెడ్డిలకు అభినందనలు తెలియచేశారు. జవహర్‌భారతి డిగ్రి కళాశాల విశ్రాంత ప్రిన్సిపల్, సెల్ఫ్ ఫైనాన్స్‌కోర్సుల డైరక్టర్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి సతీమణి స్వర్గీయ అపర్ణ జయంతి సందర్భంగా వృద్ధులకు శాలువాలు, భోజనాలు ఏర్పాటుచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి, సేవాసమితి ఛైర్‌పర్సన్ దొడ్ల లక్ష్మి, డైరక్టర్ కూనం తాతిరెడ్డి, రామ్‌సెంటర్ ఛైర్మన్ దొడ్ల మనోహర్‌రెడ్డి, జవహర్‌భారతి డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యం నాయుడు, విశ్రాంత ప్రిన్సిపల్ డాక్టర్ ఆర్.మాల్యాద్రి, తరుణ్, పావని, సేవాసమితి సభ్యులు నల్లూరు రామక్రిష్ణ, సతీష్‌సింగ్, రంగనాయకులు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే



**కావలి, ఆగస్టు 12 ప్రభాతార్త** కావలి నియోజకవర్గంలో జరిగిన పలు వివాహ వేడుకల్లో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణం దొడ్ల మనోహర్‌రెడ్డి - నారాయణ కళ్యాణ మండపంలో జరిగిన కొత్త బాలాజిరావు,సరస్వతి దంపతుల కుమారుడు వెంకటరాకేష్ వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే దగుమాటి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కావలి పట్టణంనందు ఆర్‌యస్‌ఆర్ కళ్యాణమండపంలో జరిగిన మందాడి నరేష్, లక్ష్మికళ్యాణి దంపతుల కుమార్తె డాక్టర్ ప్రత్యూష వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని ఆశీర్వదించారు. కావలి గొట్టిపాటి చినకొండపనాయుడు కళ్యాణమండపంలో పందల శ్రీహరిరెడ్డి, విజయలక్ష్మి దంపతుల కుమార్తె స్రవంతి వివాహ వేడుకల్లో ఎమ్మెల్యే పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. కావలి పట్టణం ముసునూరు చలంచర్లలో క్రిష్ణారెడ్డి, సుజాత దంపతుల కుమారుడు మనోజ్‌కుమార్‌రెడ్డి వివాహ రిసెప్షన్‌లో ఎమ్మెల్యే పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట పలువురు పాల్గొన్నారు.

## అక్రమ డి బోర్లపై చర్యలు తీసుకోండి

### రైతులకు అపార నష్టం కలిగించదు తహశీల్దార్‌కి రైతాంగం వినతి



**ముత్తుకూరు, ఆగస్టు 12, ప్రభాత వార్త :** ముత్తుకూరు మండలంలో విచ్చలవిడిగా ఆక్వా రైతులు అక్రమ డి బోర్లు వేయడం వల్ల రైతులు పంటలకు ఇబ్బందులు కలిగి అపార నష్టం వాటిల్లుతుందని రైతాంగం సోమవారం గ్రీవెన్స్‌డే భాగంగా తహశీల్దార్ బాలకృష్ణ రెడ్డికి టిడిపి మండల కన్వీనర్ పలం రెడ్డి రామ్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక నాయకులు ఈదురు రామ్మోహన్ రెడ్డి బిజెపి కాకుటూరు రవీందర్ రెడ్డి జనసేన నాయకులు బొబ్బేపల్లి సురేష్ నాయుడుతో రైతులు కలిసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులతో కలిసి నాయకులు తహశీల్దార్‌తో మాట్లాడుతూ డిప్ బోర్లు ప్రభావం వల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నామని ఆక్వా రైతులు తమ ఇష్టానుసారంగా డి బోర్లు వేయడం వల్ల సన్నకార రైతులు ఇబ్బందులు గురి అవుతున్నారని అన్నారు. గతంలో కూడా ఈ సంఘటన జరిగిందని అప్పట్లో ఇరిగేషన్ ఫిషరీస్ డిపార్ట్మెంట్ అధికారులు సంబంధిత అక్రమ డి బోర్ నిర్వహణకు నోట్స్ ఇచ్చిన సంగతిని గుర్తు చేశారు. ఆక్వా రైతులకు మేం వ్యతిరేకం కాదని వ్యవసాయ పంటలను ఇబ్బందులు తలెత్తకుండా ఉండాలంటే డి బోర్లు తొలగించాలని డిమాండ్ చేశారు. ఉప్పు నీరు పొలాల్లోకి రావడం వల్ల బీడు భూములుగా పెట్టుకునే పరిస్థితి ఏర్పడుతుందని దీనిపై సమగ్ర విచారణ జరిపి, అక్రమ డి బోరు తొలగించాలని కోరారు. లేకపోతే 26వ తేదిన కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేపడతామని డిమాండ్ చేశారు. అనంతరం తహశీల్దార్ మాట్లాడుతూ విచారణ జరిపి తొలగిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ముత్తుకూరు పంచాయితీ తనిఖీ చేసిన డిప్యూటీ కమిషనర్ వి. నాగార్జున సాగర్



**ముత్తుకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త** ముత్తుకూరు మండలంలోని ముత్తుకూరు పంచాయితీలో సోమవారం పంచాయితీ రాజ్ డిప్యూటీ కమిషనర్ వి. నాగార్జునసాగర్ తనిఖీ నిర్వ హించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో పంచాయితీలో ఏ విధంగా ఉన్నాయి వాటి పనితనం ఏ విధంగా మెరుగుపడతాయి అనే విషయం పైన కూడా అధ్యయనం చేస్తున్నామని అన్నారు. పంచాయితీలు తనిఖీ చేయడం వల్ల అధికారులు సక్రమంగా తమ విధులు నిర్వహిస్తారని అన్నారు. పంచాయితీలో జరిగిన అక్రమాల పైన విచారణ, జరపడానికి వచ్చామని చెప్పకపోవడం గమనార్హం. ఆయన వెంట డిఎల్‌పిఓ శ్రీనివాస రావు, డిపిఓ సుస్మిత రెడ్డితో పాటు అధికారుల బృందం ఉన్నారు.

## మూతపడ్డ మైకామైన్‌లు వెంటనే తెరవాలి



**సైదాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త** సైదాపురం మండలంలో మూతపడ్డ మైకామైన్‌లను ప్రభుత్వం వెంటనే తెరిపించాలని, మైకా మైన్‌లోని గనుల్లో పని చేసే కూలీలు సోమవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తూ తహశీల్దార్ టి.ప్రవీణ్ కుమార్‌కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో ఉన్న మైకామైన్‌లు మూతపడటం వలన మాకు పనులు లేక చాలా ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. దీంతో కుటుంబాన్ని పోషించాలంటే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. మేమందరం మైకామైన్ గనుల్లో కూలి పనులు చేస్తూ వాటిపైనే ఆధారపడి జీవిస్తున్నామని, పిల్ల లను పోషించాలన్న చాలా ఇబ్బందిగా ఉందని, ప్రభుత్వం స్పందించి వెంటనే మైకామైన్‌లను తెరిపించాలని తెలిపారు. తహశీల్దార్ ప్రవీణ్‌కుమార్ వారి వద్ద నుండి వినతిపత్రం తీసుకుని సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు.

## గ్రామ పంచాయతీ అభివృద్ధిపై అవగాహన



**సైదాపురం, ఆగష్టు 12, ప్రభాతవార్త** స్థానిక ప్రజా పరిషత్ కార్యాల యంలో ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ పురుషొత్తం శివకుమార్ అధ్యక్షతన గ్రామ సర్పంచ్‌లకు, పంచాయతీ కార్యద ర్శుల కు గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా పారిశుధ్యం, ఘనవ్యర్థాల నిర్వహణ, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళికకు సంబంధించి 2024-25 పరిశీలన, వీది దీపాలు ఏర్పాటు, నిర్వహణ సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, సాధించే మార్గాలపై పలు అవగాహన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరు పోలయ్య, గ్రామ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఘాతానికి గురై యువకుడు మృతి

**కావలి రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త** : టైల్స్ పని చేస్తుండగా విద్యుత్ ఘాతానికి గురై తన్నీరు అశోక్ (19) మృతి చెందడం జరిగింది. కావలి రూరల్ పోలీసుల సమాచారం మేరకు కావలి పట్టణం తుఫాన్‌నగర్ నవవికాస్ సెంటర్‌కు చెందిన తన్నీరు అశోక్ టైల్స్ పనిచేస్తూ సుమారు పది రోజుల నుండి కావలి పట్టణం హరిజనవాడకు చెందిన శెట్టిపల్లి రాఘవేంద్ర మేస్త్రివద్దకు టైల్స్ పనికిపోతుండగా సోమవారం కావలి టీచర్స్ కాలనీలోని బోనుముక్కల ప్రసాద్‌రెడ్డి ఇంటి దగ్గర టైల్స్ పనిచేస్తుండగా ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతానికి గురై చనిపోవడం జరిగిందని అశోక్ తండ్రి తన్నీరు కొండలరావు కావలి రూరల్ పోలీసు స్టేషన్ నందు ఫిర్యాదు చేయడం జరిగింది. ఫిర్యాదు మేరకు కావలి రూరల్ పోలీసు స్టేషన్ ఇన్స్‌పెక్టర్ కె.శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## తహసిల్‌దార్‌ను కలసిన గోపన్నపాలెం టిడిపి నేతలు



**జలదంకి, ఆగష్ట్12, ప్రభాతవార్త**: మండల నూతన తహసిల్‌దార్ హేమంత్‌కుమార్‌ను జలదంకి మండలం గోపన్నపాళెం తెలుగుదేశంపార్టీ నేతలు సోమవారం మర్యాదపూర్వకంగ కలిశారు. ఈసందర్భంగ తహసిల్‌దార్‌కు శుభాకాంక్షలు తెలియజేసి శాలువాలలతో సత్కరిం చారు. పంచా యతీలో నెలకొనివున్న పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చా రు. పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు. ప్రధానం గభూసమ స్యలపైనే తాను దృష్టి మరల్చుతానని ఏమైన వుంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్‌దార్ వారికి సూసించారు. ఈ కార్యక్రమంలో నేతలు మాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు వున్నారు.

## జిల్లాలో ఘనంగా హర్ ఘర్ తిరంగా



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త** : స్వాతంత్ర్యదినోత్సవాన్ని పురస్కరించుకుని గత కొన్ని రోజులుగా జిల్లాలో హర్‌ఘర్ తిరంగా పేరుతో ప్రతి రోజూ ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ఆనంద్ చెప్పారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో కలెక్టర్ ఆయనను కలిసిన మీడియాతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరిలో దేశభక్తి పెంపొందేలా ర్యాలీలు, విద్యార్థులకు వక్తృత్వ, వ్యాసరచన పోటీలు, మానవహారాలు, స్వాతంత్ర్య సమరయోధుల జీవిత విశేషాలు తెలిపే ఫోటో ఎగ్జిబిషన్లను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే ఈ నెల 17న భారత ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కర్ పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను పక్కాగా చేపట్టాలని ఆయా శాఖ అధికారులను ఆదేశించినట్లు చెప్పారు. శాఖల వారీగా అధికారులకు విధులు కేటాయించినట్లు చెప్పారు. ఈ నెలలో జిల్లాలో జరగనున్న ఈ రెండు కార్యక్రమాలను విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ చెప్పారు.

## సర్పంచ్‌లు, కార్యదర్శులకు శిక్షణా తరగతులు ప్రారంభం




**మనుబోలు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన మనుబోలులో మండల ప్రజాపరిషత్ సమావేశ మందిరంలో సోమవారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజుల పాటు పునశ్చరణ శిక్షణా తరగతులు నిర్వహిస్తారు. ఈ శిక్షణా శిబిరంలో ఎంపీపీ గుండాల వజ్రమ్మ ప్రారంభించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ సర్పంచ్‌లు ,కార్యదర్శులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో పారిశుధ్యం, అంటురోగాల నివారణకు వీళ్ళు కీలక పాత్ర అని తెలిపారు. ఈ శిక్షణా తరగతులలో ప్రభుత్వం చేపట్టే సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, విధులు, బాధ్యతలు గురించి రిసోర్సు పర్సన్‌లు తెలియజేస్తారని చెప్పారు. అదే సమయంలో రాష్ట్ర అబ్జర్వర్ రాజేశ్వరి ఈ శిబిరంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచ్‌లకు శిక్షణా శిబిరం ప్రాముఖ్యతను వివరించారు. అనంతరం ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ ఎంవీవీఎస్ ప్రసాద్ సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శుల చేత ప్రభుత్వం రూపొందించిన ప్రతిజ్ఞను చేయించారు. శిక్షణా తరగతులకు విచ్చేసిన రాజేశ్వరిని ఎంపీపీ, ఇన్‌ఛార్జ్ ఎంపీడీఓ ప్రసాద్ శాలువా కప్పి సత్కరించారు. ఈ కార్యక్రమంలో రిసోర్సు పర్సన్ చెంచు ప్రసాద్, శివ శిబిరంలో డెమో ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ సమావేశంలో సర్పచ్‌లు కంచి పద్మమ్మ, యు.శశిరెడ్డి, బందెల వేణుగోపాల్, రాగయ్య, పంచాయతీ కార్యదర్శులు కృష్ణవేణి, అనిత, సోని, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలకు సౌండ్ సిస్టం బహుకరించిన పూర్వ విద్యార్థులు



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : ఉలవపాడు జీవీఎంఎస్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గతంలో చదువుకున్నటువంటి పూర్వ విద్యార్థులు 1990-1991 బ్యాచ్ పాఠశాలకు అతినూతనమైన సౌండ్ సిస్టం అందజేసినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివనాగేశ్వరరావు తెలిపారు. ఆయన మాట్లాడుతూ పూర్వ విద్యార్థులు గతంలో చదివిన పాఠశాలను పాఠశాల అభివృద్ధికి తోడ్పడుతున్నందుకు ఆయన అభినందించారు. తాను గతంలో చదివిన పాఠశాలలో ఉపాధ్యాయులు అందించిన విద్యనే ఉన్నత స్థితికి కారణం అని గోపి పంతులు అన్నారు. పాటశాలకు నిత్య అభివృద్ధిలో ఉండటానికి పూర్వ విద్యార్థులు చేస్తున్న సహకారం మరియుతోటి ఉపాధ్యాయులు ఈ సేవా కార్యక్రమానికి ప్రోత్సహిస్తున్న తీరు ఎంతో బాగుందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివ నాగేశ్వరరావు అన్నారు. పాఠశాలకు సౌండ్ సిస్టం 3955 వాట్స్ 60వేల రూపాయలు విలువ గల పరికరాలను అందజేశారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాగిచర్ల రాఘవేంద్ర, ఎద్దు విష్ణు, షేక్ ఏజేష్ తదితరులు ఉన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యంపై దృష్టి పెట్టాలి




**లింగసముద్రం(కందుకూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : గ్రామాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టాలని ఎంపీడీఓ కట్టా శ్రీనివాసులు అన్నారు. మండల కేంద్రమైన లింగసముద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులకు మూడు రోజులు శిక్షణా కార్యక్రమం మొదటి రోజు ప్రారంభమైంది. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ గ్రామ పంచాయతీల్లో శానిటేషన్, చెత్త నిర్వహణ, గ్రామ పంచాయతీ డవలప్‌మెంట్ ప్లాన్ మీద వీధిలైట్లు, విద్యుత్ బిల్లులు తదితర విషయాలపై ఆయన వారికి అవగాహన కల్పించారు. వర్షాలు సీజన్ ప్రారంభమైనందున దోమలు ఉత్పత్తి పెరుగుతుందని తద్వారా వ్యాధులు కూడా ప్రబలే ప్రమాదం ఉందని ముందస్తుగా పారిశుధ్యంపై దృష్టి పెట్టాలన్నారు. డ్రైనేజీలో పూడిక తీయించి తాగునీటి ట్యాంకులను శుభ్రపరచాలని, వీధిలైట్లు పూర్తి స్థాయిలో ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన సర్పంచ్‌లకు పంచాయతీ కార్యదర్శులకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షులు పెన్నా కృష్ణయ్య, మండల స్థాయి అధికారులు, సర్పంచ్‌లు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలి

**దగదర్తి, ఆగష్టు 12, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన దగదర్తి మండల పరిషత్ కార్యాలయం నందు ఎంపీడీఓ, ఎంపీపీ తాళ్లూరి వెంకటకృష్ణప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో మండల ప్రజల ఆరోగ్య సమస్యలపై సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ తాళ్లూరి వెంకట కృష్ణప్రసాద్‌నాయుడు మాట్లాడుతూ ప్రస్తుతం వస్తున్న సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలన్నారు. ఈ వర్షాకాలంలో వచ్చే డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు రాకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చర్యల గురించి తెలియజేశారు. ఏఎన్‌ఎంలు ఇంటింటికి వెళ్లి ప్రజలకు విషజ్వరాలు సోకకుండా తగు జాగ్రత్తలు తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ పీహెచ్ డాక్టర్లు, ఏఎన్‌ఎంలు పాల్గొన్నారు.

## మజ్దూర్ యూనియన్ ఆద్వర్యంలో రైల్వే కార్మికుల నిరసన




**బిట్రగుంట, ఆగష్ట్12, ప్రభాతవార్త**: విజయవాడ రైల్వే డివిజన్ పరిధిలోని బిట్రగుంటలోని రైల్వే కార్యాలయాల ఎదుట సోమవారం మజ్దూర్‌యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ ఆద్వర్యంలో రైల్వే కార్మికులు తమ డిమాండ్లకోసం డివిజన్ కమిటి పిలుపుమేరకు నిరసన ప్రదర్శన నిర్వహించారు. 18నెలల డిఎ బకాయీలు విడుదల చేయాలని పాత పింఛన్ విధానం కొనసాగించాలని 8వ వేతనసంఘం ఏర్పాటుచేసి 2026 జనవరి1నుంచి సవరణ చేయాలని డిమాండ్‌చేశారు. రైల్వేలే అన్ని శాఖల్లో ఖాళీలు బర్తీచేయాలని 8గంటల పనివిధానం అమలు చేయాలని లోకో పైలెట్లకు వారాంతపు విశ్రాంతి 46గంటలు ఇచ్చే విదంగ చూడాలని ప్రధానంగ డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రైల్వే మజ్దూర్ యూనియన్ బిట్రగుంట బ్రాంచ్ చైర్మన్ మద్దెబోయిన వెంకటశేఖర్, కార్యదర్శి సిహెచ్ వెంకటేశ్వర్లు, కార్యవర్గ సభ్యులు, రైల్వే కార్మికులు ఈఆందోళనలో పాల్గొన్నారు.

## మత్తు పదార్దాలకు యువత దూరంగ వుండాలి



**బిట్రగుంట, ఆగష్ట్12, ప్రభాతవర్త**: గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్దాలకు యువత దూరంగ వుండాలని విశ్వనాధరావుపేట గ్రామ సర్పంచ్ గండూరి మంజుల పేర్కొన్నారు. బోగోలు మండలం విశ్వనాధరావుపేట గ్రామ పంచాయతి కార్యాలయ ఆవరణలో సోమవారం ఆజాద్ అమృత మహోత్సవ కార్యక్రమంలో భాగంగ మత్తు పదార్దాల రహిత దేశంగ తీర్చిదిద్దాలన్న సంకల్పంలో భాగంగ యువత, విద్యార్దులుచేత గంజాయి, డ్రగ్స్ వంటి వాడకాలకు దూరంగ వుండాలని ప్రతిజ్ఞచేయించారు. వీటివల్ల యువత భవిషత్ నర్వీర్యమైపోతుందని దేశానికి పట్టుగొమ్మల ఉండాలని సూసించారు. ఈకార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి మహబూబ్‌బాష, యువత, విద్యార్దులతోపాటు సచివాలయ సిబ్బంది కూడా పాల్గొన్నారు.

## ఎంపిడిఒను కలసిన జనసేన నేతలు



**బిట్రగుంట, ఆగష్ట్12, ప్రభాతవార్త**: బోగోలు ఇన్‌చార్జ్ ఎంపిడిఒ చేవూరు శ్రీదేవిని సోమవారం మండల జనసేన నేతలు కలసి పలు సమస్యలపై వెంటనే స్పందించాలని ఆమె దృష్టికి తీసుకొచ్చారు. వారు విజ్ఞప్తిచేసిన సమస్యలపై సానుకూలంగ స్పందించి ఆయా శాఖల అదికారులకు ఆదేవాలిస్తామని వారికి హామీ ఇచ్చారు.

## గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించడం ఎంతైన అవసరం



**బిట్రగుంట, ఆగష్ట్12, ప్రభాతవార్త**: గ్రామీణ క్రీడల్ని ప్రోత్సహించడం ఎంతైన అవసరమని కావలి ఎంఎల్ఎ దగుమాలి వెంకటకృష్ణారెడ్డిపేర్కొన్నారు. బోగోలు మండలం ముంగమూరు గ్రామంలో సోమవారం పోలేరమ్మ గుడి మూడవ వార్షికోత్సవం సందర్భంగ ఏర్పాటుచేసినఎడ్లచే బండలాగుడు పోటీలను ఆయన ప్రారంభించారు. ఈసందర్భంగ మాట్లాడుతు గ్రామీణ ప్రాంతాలలో గ్రామీణ క్రీడలు అంతరించి పోతున్న ఈరోజుల్లో ముంగమూరులో ఎడ్లచు బండలాగుడు పోటీల్ని గుర్తించి నిర్వహించడం ఎంతైన అభినందనీయమన్నారు. పండుగ, పర్వదినాలలో ఇటువంటి పోటీలు తరచు నిర్వహిస్తుండడంవల్ల ఈటికి మంచి ఆదరణ ఏర్పడుతుందన్నారు. అంతే కాకుండ సాస్కృతిక కళలను కూడా ప్రోత్సహించడం ఎంతైన అవసరమన్నారు. పలు ప్రాంతాలనుంచి వచ్చిన ఎడ్లతో బండలాగుడు పోటీలు నిర్వహిస్తుండడంతో గ్రామంలో పండగ వాతావరణం నెలకొంది. ఈకార్యక్రమంలో నియోజకవర్గ టిడిపి మండల నేతలు పాల్గొన్నారు.

## పర్యవేక్షణ లోపంతో నాసిరకంగ తారురోడ్ నిర్మాణం పనులు

**బిట్రగుంట, ఆగష్ట్12, ప్రభాతవార్త**: బోగోలు మండలం బోగోలు నుండి తాళ్ళూరు వరకు నిర్మిస్తున్న తారు రోడ్ నిర్మాణం పనులు పర్యవేక్షణ లోపంతో నాసిరకంగ జరుగుతున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. గత ప్రభుత్వ హయాంలో బోగోలు నుండి తాళ్ళూరు వరకు వున్న ఆర్‌అండ్ బిరోడ్ అద్వాన్న స్థితిలో వుండడంతో నిర్మాణం చేపట్టేందుకు నిధులు మంజూరయ్యాయి. ఐతే నార్మాణపు పనులు ఇటీవల సంబందిత కాంట్రాక్టర్ ప్రారంభించడంతో ఇవి నాసిరకంగ జరుగుతున్నాయన్న విమర్శలు వస్తున్నాయి. తక్షణమే సంబందిత అధికారులు జోక్యం చేసుకొని పనులు నాణ్యతగ ఉండేవిదంగ చేపట్టేల అదికారులు పర్యవేక్షించాలని ఈప్రాంత వాసులు కోరుచున్నారు.

## వయనాడ్ భాధితల సహాయార్ధం విరాళాల సేకరణ



**జలదంకి, ఆగష్ట్12, ప్రభాతవార్త**: కేరళలో ప్రకృతి ఆగ్రహానికి బలైన వయనాడ్ భాదితలకు సాయమందించే క్రమంలో సిపియం, వ్యవసాయ కార్మిక సంఘం, సిఐటియు నడుంబిగించింది. నేతలు తాళ్ళూరి మాల్యాద్రి, రావి మాల్యాద్రి, మేలంగి ఆంతోనిబాబు, జాన్, కుట్టుబోయిన మాధవలు సోమవారం మండలకేంద్రమైన జలదంకిలో విరాళాల నేకరణ చేపట్టారు. స్థానిక గట్టుపల్లి సెంటర్‌నుంచి, ప్రభుత్వ, ప్రవేటు కార్యాలయాలువ్యాపార సంస్థలు, ప్రజలవద్దనుంచి విరాళాలు సేకరించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు చేసిన ఈమానవతా ధర్మంలో మొత్తం 4,850రూపాయలు వసూలయ్యాయి. ఈమొత్తాన్ని జిల్లా సిపిఎం పార్టీ కార్యాలయానికి పంపించారు. ఈసందర్భంగ వారు మాట్లాడుతు వయనాడ్‌లోకొండచరియలు విరిగిపడిన విపత్తులో వందలాది మంది తమ సర్వస్వ కోల్పోయారని, ఈదుఃఖ సమయంలో వారికి అండగ ఉండేందుకు ప్రతి ఒక్కరు నడుంబిగించాలని పిలుపునిచ్చారు. ప్రతి ఏడాది ప్రపంచం విభిన్న రకాల విపత్తులను ఎదుర్కొంటుందని ఇలాంటివి ప్రపంచ దేశాలు, రాష్ట్రాలు, జిల్లాలపై తీవ్ర ప్రభావాన్ని చూపుతాయని విచారం వ్యక్తంచేశారు. అయితే ఇలాంటి కిష్ట సమయాలలో యావత్ సమాజం నడుంబిగించాల్సిన అవసరం ఎంతైనా వుందని అన్నారు. కావున ప్రతి ఒక్కరు సాయమన్న స్ఫృహపై దృష్టిపెట్టాలని ఆదిశగ ముందడుగు పడాలని వారు ఆకాంక్షించారు.

## తహశీల్దార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన జనసేన నాయకులు

**డాక్యుమెంట్ పోయినది**

పుచ్చగల్ల వెంకయ్య తండ్రి రమణయ్య అనునేను జలదంకి మండలం, చోదవరం గ్రామ కాపురస్తుడను. నాయొక్క భూమి పత్రాలు డాక్యుమెంటు నెం.2451/1997 చోదవరం గ్రామం నుంచి వాటి యొక్క జెరాక్స్ కొరకు జలదంకి పోవుచుండగా మార్గ మధ్యములో పోయినవి. ఎవరికైనా దొరికిన యెడల పై చిరునామాకు తెలియజేయగలరు.

**కందుకూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : గుడ్లూరు మండల తహశీల్దార్ జి.స్వర్ణను సోమవారం మండల జనసేన నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బదిలీపై వచ్చి నూతన బాధ్యతలు చేపట్టిన ఆమెకు శుభాకాంక్షలు తెలియజేశారు. మండలంలో పలు రెవెన్యూ సమస్యలు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. తహశీల్దార్‌ను కలిసిన వారిలో జనసేన అధ్యక్షులు అన్నంగి చలపతి, శానం రాజేష్, నాయకులు సన్నిశెట్టి గిరిబాబు, కొలకలూరి ఆమోస్, అక్కలగుంట రంగసాయి, కొట్టేపుల్లయ్య, పసుపులేటి మస్తాన్, శివ, తిరుపాలు, కొణిదల సిద్దయ్య, తేలప్రోలు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



## సిఎం, డిప్యూటీ సిఎం, ఎమ్మెల్యే చిత్రపటాలు బహుకరించిన టిడిపి నాయకులు



**పొదలకూరు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : సర్వేపల్లి శాసన సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు పొదలకూరు పట్టణంలో రెవెన్యూ కార్యాలయం, సచివాలయాలు మండల పరిషత్ కార్యాలయాలకు టిడిపి అధ్యక్షుడు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షుడు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, ఉపాధ్యక్షుడు గంటా మల్లిఖర్జున యాదవ్ ఆధ్వర్యంలో సిఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సిఎం కొణిదల పవన్ కళ్యాణ్, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి చిత్రపటాలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి ఆదేశాల మేరకు పొదలకూరులోని ప్రభుత్వ కార్యాలయాల్లో వారి చిత్రపటాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఐదేళ్ల వైసిపి పాలనలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు రాజ్యమేలాయని ఎమ్మెల్యే సోమిరెడ్డి సారథ్యంలో సర్వేపల్లిలో అభివృద్ధిని ఉరకలు పెట్టిస్తామన్నారు. మంత్రిగా కాకాణి ఏమి చేశారో ప్రజలకు తెలుసని అన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసీస్ కేంద్రం ఏర్పాటుకు తమ నాయకుడు సన్నాహాలు చేస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో సర్వేపల్లి నియోజకవర్గం అభివృద్ధి ప్రథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైలు సంఘం నాయకుడు కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి, నాయకులు అక్కెం సుధాకర్ రెడ్డి, చిరంజీవి నాయుడు, కలగట్ల సందీప్, కృష్ణా, అలుపూరు శ్రీనివాసులు, అద్దంకి గిరి నాయుడు, ఓబుల్ రెడ్డి, మస్తానమ్మ, వెంకటమరణ, నాగమల్లేశ్వర రావు, విజయ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ పంచాయితీ, సచివాలయం అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రంధాలయ పితామహుడు జయంతి ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : ఉలవపాడు శాఖ గ్రంధాలయంలో గ్రంధ పాలకుడు దాసరి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో గ్రంధాలయ శాస్త్ర పితామహుడు, పద్మశ్రీ డాక్టర్ ఎస్ఆర్ రంగనాథన్ జయంతి వేడుకలు పురస్కరించుకొని జాతీయ గ్రంధపాలకుల దినోత్సవ వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ఉలవపాడు గ్రందాలయంలో రంగనాథన్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం గ్రంధపాలకుడు దాసరి కోటేశ్వరరావు మాట్లాడుతూ మన దేశంలో గ్రంధాలయాల నిర్వహణను పవిత్ర కార్యంగా భావించే ఎంతో మంది గ్రంధపాలకులకు స్ఫూర్తి ప్రదాత రంగనాథనే అని అలాంటి మహనీయుడి ఈ వేళ తలచుకోవడం ఎంతైనా అవసరం ఉందన్నారు. గ్రంధాలయ వ్యవస్థకు భారతదేశంలో పునాదులు వేసి, గ్రంధాలయ శాస్త్రాన్ని మన విద్యా వ్యవస్థలో ఒక అంశంగా చేసి పంచ సూత్రాలుఅమలు చేసి సామాన్య ప్రజలకు, పాఠకులకు గ్రంధాలయాల పట్ల అవగాహన కల్పించి స్వాతంత్ర్య ఉద్యమంలో గ్రంధాలయంలో గ్రంధాలయాల ఉద్యమ స్ఫూర్తిని ప్రజాకాంక్షను తెలియజేశారు. గ్రంధాలయం పట్ల అంతర్జాతీయంగా గుర్తింపు తెచ్చిన మహనీయుడు అంతే కాకుండా పుస్తకాల వర్గీకరణ క్యాట్ లాక్ క్లాసిఫికేషన్ వివిధ రకాలుగాపాఠకులకు తక్కువ సమయంలో పాఠకులకు విజ్ఞానబండారం అందించాలని ఆలోచనతో ద్విబిందు వర్గీకరణను ప్రవేశపెట్టిన మొదటి వ్యక్తిగా చరిత్ర పుటలలో నిలిచిపోయారన్నారు. శియా రామామృత రంగనాథన్, భారత గ్రంధాలయ శాస్త్ర పితామహుడైన ఆయన జన్మదినం ఆగష్టు 12 అదే భారత గ్రంథపాలకుల దినోత్సవమైంది. అలాంటి మహనీయుడిజాతీయ గ్రంథపాలకుల దినోత్సవంగా జరుపుకోవడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో జాతీయ జెండాల ప్రదర్శన నిర్వహించి స్వాతంత్ర్య అమరవీరులను స్మరించుకోవడం జరిగిందని గ్రంథపాలకుడు దాసరి కోటేశ్వరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెయింట్ పీటర్స్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఉలవపాడు డిగ్రీ కళాశాలలో అవేర్నెస్ ఆన్ ఇంపార్టెన్స్ ఆఫ్ ది ప్రొహిబిషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సిగరెట్ యాక్ట్



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అవేర్నెస్ ఆన్ ఇంపార్టెన్స్ ఆఫ్ ది ప్రొహిబిషన్ ఆఫ్ ఎలక్ట్రానిక్ సిగరెట్ యాక్ట్ సోమవారం కళాశాల ప్రిన్సిపాల్ సుధారాణి అధ్యక్షతన ఎకో క్లబ్, ఇంక్లూజివ్ సెంటర్ తరుపున ఈ కార్యక్రమం నిర్వర్తించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నేటి సమాజంలో పొగ వినియోగించడం వల్ల అనేక ప్రాణాంతకరమైన వ్యాధులకు గురై అర్ధాంతరంగా ప్రాణాలను విడవవలసిన పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఈ విషయాల్లో ప్రజలందరూ మరి అవగాహన కలిగి పొగాకు వినియోగాన్ని తగ్గించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎకో క్లబ్ కోఆర్డినేటర్‌సుజాత మరియు ఇంక్లూజివ్ సెంటర్ కోఆర్డినేటర్ డాక్టర్ వీఎస్‌పీ కుమార్, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండండి నూతన సీఐ హెచ్చరిక



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త** : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరగాళ్ల వలలో పడి ప్రజలు మోసపోవద్దని నూతన సీఐ వెంకటేశ్వరరావు ప్రజలను హెచ్చరించారు. కందుకూరు సర్కిల్లో నూతన సీఐగా బాధ్యతలు స్వీకరించిన కే.వెంకటేశ్వరరావు తొలిసారిగా మండల కేంద్రమైన ఉలవపాడు పోలీసు స్టేషన్‌ను సందర్శించారు. సిబ్బందితో సమావేశం నిర్వహించారు. అనంతరం సిబ్బందికి తగిన సూచనలు చేసి ఆదేశాలు జారీ చేశారు. అనంతరం ఉలవపాడు మండలం కరేడు గ్రామాన్ని సందర్శించి స్థానికులతో సైబర్ నేరాలపై, రోడ్డు ప్రమాదాలపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ప్రజలకు సైబర్ మోసాల పట్ల అవగాహన కలిగి ఉండాలని, రోడ్డు ప్రమాదాల పట్ల అవగాహన కలిగి ఉండాలని నిబంధనలకు విరుద్ధంగా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికావద్దని, నేరాలకు పాల్పడకుండా సామరస్యంగా ఉండాలని, కలిసిమెలిసి జీవించాలని తెలియజేశారు. నేరాలకు పాల్పడే వారి పట్ల పోలీసులు కఠినంగా వ్యవహారిస్తారని హెచ్చరించారు.

## అంకమ్మ తల్లి పొంగళ్ల కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కావ్య



**కావలి రూరల్, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కావలి రూరల్ మండలం అన్నగారిపాలెం పంచాయితి గుమ్మడిబొందల గ్రామంలో జరిగిన అంకమ్మతల్లి పొంగళ్ల కార్యక్రమంలో కావలి శాసనసభ్యులు దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి గ్రామస్తుల ఆహ్వానం మేరకు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయనను గ్రామస్తులు ఘనస్వాగతం పలికి ఆయనను దుశ్శాలువాలతో, పూలమాలలతో ఘనంగా సత్కరించడం జరిగింది. అనంతరం గ్రామంలోని పలువురు ఇళ్లల్లో జరిగిన పొంగళ్ల కార్యక్రమంలో పాల్గొని అంకమ్మతల్లి దీవెనలు అందుకుని కావలి నియోజకవర్గంలోని ప్రజలందరు సుఖ,సంతోషాలతో ఉండాలని అమ్మవారిని ఎమ్మెల్యే కావ్యక్రిష్ణారెడ్డి కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ ఛైర్‌పర్సన్ పోతుగంటి అలేఖ్య, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలువురికి నివాళులర్పించిన కావలి ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** సోమవారం కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి పలు కార్యక్రమాల్లో పాల్గొని నివాళుల ర్పించారు. కావలి పట్టణం బాపూజినగర్‌కు చెందిన గువ్వల సురేష్ మృతిచెందిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆయన నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి, పూలమాలనుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే కావలి ముసునూరుకు చెందిన టిడిపి నేత కండ్లగుంట రవినాయుడు తల్లి రత్నమ్మ మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే దగుమాటి ఆమె నివాసానికి వెళ్లి మృతదేహాన్ని సందర్శించి పూలమానుంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢసానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాల్లో టిడిపి నాయకులు బొట్లగుంట శ్రీహరినాయుడు, తటవర్తి రమేష్, తటవర్తి వాసు, దేవరకొండ శ్రీను, ఆళ్ల శ్రీను, మదన్‌మోహన్‌రెడ్డి, లింగం మాల్యాద్రి, బిట్రగుంట వెంకట్రావు, బోగ్యం కిషోర్‌రెడ్డి, మంద ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

## పశువుల సమగ్ర సమాచారం అందించండి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పశువులకు సంబంధించిన సమగ్ర సమాచారాన్ని మీ ఇంటికి వచ్చే విషయ సేకరణదారులకు అందించాలని జిల్లా కలెక్టర్ ఆనంద్ పశు పెంపకందారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా పశుసంవర్ధక శాఖ రూపొందించిన 21వ అఖిల భారత పశుగణన పోస్టర్‌ను కలెక్టర్ ఆవిష్కరించారు. పశుగణన కార్యక్రమం సెప్టెంబర్ 1 నుండి డిసెంబర్ 31 వరకు జరుగుతుందన్నారు. పశు సమాచారం పూర్తిగా అందించడం ద్వారా అనేక పథకాల రూపకల్పనకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ జెడి కోటేశ్వర రావు, జడ్పి సిఇఒ కన్నమనాయుడు, డిఆర్‌వో లవన్న ఆవిష్కరించారు.

## తహసిల్‌దార్‌గ మహమ్మద్ హుస్సేన్ బాద్యతలు స్వీకరణ



**వరికుంటపాడు, ఆగష్ట్12, ప్రభాతవార్తః** వరికుంటపాడు మండల నూతన తహసిల్‌దార్‌గ షేక్ మహమద్ హుస్సేన్ సోమవారం భాద్యతలు స్వీకరించారు. ఇన్‌చార్జ్ తహసిల్‌దార్‌గ ఉన్న డిప్యూటి తహసిల్‌దార్ చెంచయ్య నుండి బాద్యతలు స్వీకరించారు. ఈయన ఎన్నికల బదిలీలలో భాగంగ పలనాడు జిల్లా సత్తెనపల్లి ఆర్‌డిఓ కార్యాలయంలో ఎఒగ విధులు నిర్వహిస్తు బదిలీపై వరికుంటపాడుకు వచ్చారు. ఈసందర్భంగ ఆయన మాట్లాడుతు రైతులకు నిరంతరం అందుబాటులో వుంటానని రెవిన్యూ సమస్యల పరంగ రైతులు,ప్రజలు స్వయంగ తమను కలవవచ్చుని తెలిపారు. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని తెలిపారు. ఈసందర్భంగ నూతన తహసిల్‌దార్‌కు సిబ్బంది ఘన స్వాగతంపలికారు. ఈకార్యక్రమంలో డిటి చెంచయ్య, ఆర్ఐ సాయి, తదితరులు పాల్గొన్నారు.

## డ్రగ్స్ వాడడం వలన భవిష్యత్తు అంధకారం అవుతంది



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** మాదకద్రవ్యాల వినియోగం వలన యువతీ యువకుల భవిష్యత్తు పూర్తిగా అంధకారం అవుతుందని ప్రతి ఒక్కరూ డ్రగ్స్ నివారణకు కృషి చేయాల్సిన అవసరం ఉందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. సందీప్‌కుమార్ తెలిపారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని గీతాంజలి ఇంజనీరింగ్ కళాశాలలో సోమవారం కేంద్ర ప్రభుత్వ ప్రయోజిత కార్యక్రమమైన డ్రగ్స్ ఫ్రీ ఇండియా క్యాంపెయిన్‌ను పురస్కరించుకుని విద్యార్థులకు, అధ్యాపక బృందానికి డ్రగ్స్ నివారణ, తదితర అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలను ఇది వరకే డ్రగ్స్ ఫ్రీ కళాశాలగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపక బృందంచే డ్రగ్స్ నివారణ సామూహిక ప్రతిజ్ఞ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ విభాగం కార్యక్రమం అధికారి వై. మురళీకృష్ణ, ఎస్అండ్‌హెచ్ సహాయ విభాగాధిపతి డాక్టర్ ఎం. గాయత్రి, అధ్యాపకులు ఉన్నారు.

## ప్రతి ఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించడమే తన లక్ష్యం




**కావలి, ఆగస్టు 12 ప్రభాతవార్త :** ప్రతిఒక్కరిలో జాతీయ భావాన్ని పెంపొందించాలన్నదే తన లక్ష్యమని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటక్రిష్ణారెడ్డి తెలిపారు. కావలి పట్టణ ఎయం బేకరి ఎదురుగా, అన్న క్యాంటిన్ సమీపంలో అమృత పథకం పైలాన్‌ను వైసిపి నేతలు ధ్వంసం చేసిన చోటే వందడుగుల జాతీయ జెండా రెపరెపలాడేలా ఎమ్మెల్యే దగుమాటి ప్రణాళిక రూపొందించారు. కావలి పట్టణ ట్రంకురోడ్డులో ప్రజలను వినూత్నరీతిలో ఆకర్షించేలా, జాతీయ భావాన్ని గుండెనిండా నింపుకునేలా వందడుగుల జాతీయ జెండాను ఆగస్టు 15న ఎగురవేసేందుకు ఎమ్మెల్యే రంగం సిద్ధం చేశారు. ఎమ్మెల్యే దగుమాటి తన స్వీయ నిధులతో, స్వీయ పర్యవేక్షణతో కావలి పట్టణానికి గుర్తింపు తెచ్చేలా ఒక ఐకాన్‌ను నిర్మించారు. సోమవారం ముగింపు దశకు చేరుకున్న జాతీయజెండా పనులను ఆయన నేతలతో పరిశీలించారు. మరియు ముఖ్యంగా విద్యార్థులు ఆకట్టుకునేలా దీనిని తీర్చిదిద్దారు. ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న వందడుగుల ఎత్తులో జాతీయ జెండా, ఐ లవ్ కావలి సెల్ఫీ పాయింట్, మహనీయుల చిత్రపటాలు అక్కడ చోటు చేసుకున్నాయి. కావలిలో ఏ నోట విన్నా ఈ ఐకాన్ మాటే వినిపిస్తుంది. ఎమ్మెల్యే కుమార్తె సంహిత రెడ్డి, అల్లుడు బినీత్‌రెడ్డి దంపతుల మదిలో మెలిసిన ఆలోచనకు ఎమ్మెల్యే దగుమాటి కార్యరూపం దాల్చారు. ఇప్పటికే ట్రంకురోడ్డుపై రాకపోకలు సాగించేవారి దృష్టి ఈ ఐకాన్‌మీదే పడింది. పలువురు నేతలతో ఎమ్మెల్యే దగుమాటి సెల్ఫీ పాయింట్లో ఫోటో దిగి అందరిని ఆకర్షించారు.

## నేడు కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి రాక

**విడవలూరు, ఆగషు 12, ప్రభాతవార్త:** మండల కేంద్రం ప్రభుత్వ జూనియర్ కాలేజీలో విద్యార్థినీ విద్యార్థులకు పుస్తకాలు కోవూరు శాసనసభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అధ్యక్షులు చెముకుల శ్రీనివాసులు తెలిపారు. అదే విధంగా జడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు కూడా బ్యాగులు అందజేయడం తదుపరి ఎంపీడీవో కార్యాలయంలో జనరల్ బాడీ మీటింగ్లో హాజరువుతారని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమాలకు మండల నాయకులు కార్యకర్తలు అందరూ హాజరు కావాలని కోరారు.

## ఎంపీడీవోను సత్కరించిన పీడీ



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరు ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన శ్రీహరిని సోమవారం పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక, ఆంగ్ల ఉపాధ్యాయులు గీతామాధురిలు కలిసి శాలువా, మెమెంటోతో సత్కరించారు. ఈ సందర్భంగా వారు క్రీడలకు సంబంధించిన పలు విషయాలపై చర్చించుకున్నారు.

## తల్లిదండ్రులకు అండగా ఉంటాం



**కోవూరు, ఆగస్టు 12 ప్రభాతవార్త :** కోవూరు మండలం గుమ్మలదిబ్బ గ్రామానికి చెందిన మైనర్ బాలిక ఇటీవల అత్యాచారానికి గురైన విషయం విధితమే. ఈ మేరకు బాలిక తల్లిదండ్రులను సోమవారం జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి సీహెచ్ శ్రీనివాసులురెడ్డి కలిసి వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఇప్పటికే ఈ విషయాన్ని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, నిందితుడికి కఠిన శిక్ష పడేలా, ఆ బాలికకు అండగా ఉంటామని ఈ సందర్భంగా వారికి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన అధ్యక్షుడు అల్తాఫ్, ఉపాధ్యక్షుడు బాబి, జిల్లా ప్రధాన కార్యదర్శి మున్వర్ బాషా, పవన్, వెంకటేష్, తదితరులు ఉన్నారు.

## గ్రామీణ రహదారులు దేశానికి పట్టుకొమ్మలు



**కోవూరు, ఆగష్టు12ప్రభాతవార్త :** పూజ్య బాపూజి చెప్పిన విధంగా గ్రామీణ రహదార్లు దేశానికి పట్టుకొమ్మలుగా తీర్చిదిద్దేందుకు ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు ప్రత్యేక దృష్టి సారించారని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. కోవూరు మండల పడుగుపాడు మినీ జాతీయ రహదారిలో రూ.70కోట్ల వ్యయంతో ఇటీవల నిర్మాణం చెపట్టిననూతన రహదారికి సంబంధించి ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ సిస్టంను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోవూరు నియోజకవర్గం పరిధిలోని అన్ని గ్రామాలలో వున్న రహదారులనుపూర్తి స్థాయిలో అభివృద్ధి చేసే దిశగా ఇప్పటికే ప్రణాళికలు రూపొందించడం జరిగిందన్నారు. గతంలోని వైసిపిప్రభుత్వం 5 ఎళ్ళుగా రహదారుల అభివృద్ధిపై దృష్టి పెట్టిన దాఖలాలు లేవని అవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుతముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముందుచూపుతో అభివృద్ధి సంక్షేమాన్ని,పెద్ద పీత వేశేలా ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలిపారు. కోవూరు నియోజకవర్గాన్ని అవినీతి రహిత నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తనప్రధాన ద్యేయమన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను మాజీ యంపీటీసి సభ్యులు కాటంరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,లెగుంటపాటు సర్పంచ్ రాజగోపాల్ రెడ్డిలు శాలువతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కోడూరు కమలాకర్ రెడ్డి, దువ్వూరు కళ్యాణ్ రెడ్డి, బెజవాడ వంశికృష్ణా రెడ్డి, ఇళ్ల రాఘవేంద్ర,బిజెపి జిల్లా ఆధ్యక్షుడు వంశీధర్ రెడ్డి, ఆవుల వాసు, నేషనల్ హైవే డిఇ అనీల్ కుమార్,నేతలు బాల రవి,సుబ్బానాయుడు,శివా రెడ్డి, రవీంద్రా రెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు,వినుకోర రాధాకృష్ణ,డి.శ్రీనివాసుల నాయుడు,ఫిరోజ్ ఖాన్,పెద్ద సంఖ్యలో నాయకులు కార్యకర్తలు వున్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలి



**నెల్లూరు అర్బన్, ఆగస్టు 12, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును రద్దు చేయాలని సోమవారం మాల మహానాడు రాష్ట్ర జిల్లా నేతలు అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి అనంతరం శాంతియుతంగా భారీగా కార్యకర్తలతో నిరసనగా కలెక్టర్ ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి కలెక్టర్‌కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ స్వర్ణ వెంకటయ్య మాట్లాడుతూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు రాజ్యాంగ విరుద్ధామని పార్లమెంట్‌లో 1/3 మెజార్టీతో రాష్ట్రపతి ఆమోదంతో చేయాలి గానీ సుప్రీం కోర్టు తీర్పు చెల్లదని తెలిపారు. ఇది కేవలం రాజకీయ పార్టీలు వారి స్వార్ధం కోసం మాలలును అనగద్రొక్కే ప్రయత్నామని ఈ సందర్భంగా తెలిపారు. ఓ మాల మేలుకో అనే నినాదంతో రాష్ట్ర వ్యాప్తంగా మాలమహానాడును బలోపేతం చేసి వర్గీకరణ ఆపేవరకు ఉద్యమం ఉదృతం చేస్తామని అలాగే రాష్ట్రము నఉండి సుమారు 1000 మందితో ఢిల్లీకి వెళ్లి నిరసన తెలుపుతామని తెలిపారు. ఈ విషయం పై మేము 9వ బెంచికి వెళతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఏఎంసి ఛైర్మన్ ఎసు నాయుడు, జిల్లా అధ్యక్షులు బల్లి వెంకయ్య, రాష్ట్ర ఉద్యోగ సంఘాల ప్రధాన కార్యదర్శి కట్టేటి మోహన కృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు లాలం పెంచలయ్య, కార్యదర్శి బొగ్గావారపు వేణు, జిల్లా యువత అధ్యక్షులు బల్లి శరత్ కుమార్, మహిళా రాష్ట్ర నాయకులు చేను సుజాతమ్మ, పుట్ట పద్మమ్మ, విజయమ్మ, జిల్లా కార్యకర్తలు, నాయకులు, స్వాన్నగిరి జగన్, తురక గోపి, స్వర్ణ తులసి, అల్లాడి ప్రసన్న, జగన్నాటి నాగేశ్వరరావు, మిరియాల శివకుమార్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రభగిరిపట్నం పంచాయితీ సెక్రటరీ సస్పెండ్



**పొదలకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పంచాయితీ నిధులు కాజేసిన విషయంలో ప్రభగిరిపట్నం పంచాయితీ సంస్థ సెక్రెటరీ పుష్పలతను జిల్లా అధికారులు సస్పెండ్ చేశారు. సుమారు 35 లక్షల రూపాయిలు పంచాయితీ నిధులు గోల్ మాల్ చేశారనే కారణంతో పుష్పలతను సస్పెండ్ చేశారు. పంచాయితీ నిధుల గోల్ మాల్ విషయంలో గ్రామస్తులు లోకాయుక్తను ఆశ్రయించారు. లోకాయుక్త ఆదేశాలతో జిల్లా ఉన్నతాధికారులు విచారణ చేపట్టగా నిజమే అని తేలడంతో పంచాయితీ సెక్రటరీ పుష్పలతపై సస్పెండ్ వేటు వేశారు.

## కస్తూరిభా పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన జడ్జి



**కందుకూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త :** పట్టణంలోని తానికొండ వారి కోష్టాలు వద్ద ఉన్న కస్తూర్బాగాంధీ విద్యాలయంను కందుకూరు అడిషనల్ జ్యూడిషియల్ న్యాయమూర్తి నిఖిల్‌రెడ్డి సోమవారం సాయంత్రం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి పాఠశాల వంట గదులను, వసతుల రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. తయారు చేసిన వంటలను రుచి చూశారు. కేజీబీవీలో మొత్తం 240 మంది విద్యార్థులు ఉన్నారు. భోజనం, కూరలు సరిగ్గా లేదని, మంచినీరు సరిపోవడం లేదని, ఈ సందర్భంగా న్యాయమూర్తి దృష్టికి విద్యార్థినులు తీసుకెళ్లారు. ఉన్నతాధికారులతో మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని విద్యార్థినులకు హామీ ఇచ్చారు. పాఠశాలలో ప్రిన్సిపాల్ లేకపోవడంతో న్యాయమూర్తి ఆమెపై ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిసింది. మంగళవారం ఉదయం ప్రిన్సిపాల్ కోర్టుకు వచ్చి కనిపించాల్సిందిగా ఆదేశించారు.

## తహసిల్‌దార్‌ను కలసిన గోపన్నపాలెం టిడిపి నేతలు



**జలదంకి, ఆగష్ట్12, ప్రభాతవార్తః** మండల నూతన తహసిల్‌దార్ హేమంత్‌కుమార్‌ను జలదంకి మండలం గోపన్నపాళెం తెలుగుదేశంపార్టీ నేతలు సోమవారం మర్యాద పూర్వకంగ కలిశారు. ఈసంద్బంగ తహసిల్‌దార్‌కు శుభా కాంక్షలు తెలియజేసి శాలువాలలతో సత్కరిం చారు. పంచా యతీలో నెలకొనివున్న పలు రెవెన్యూ సమస్యలను ఆయన దృష్టికి తీసుకొ చ్చారు. పరిష్కార చర్యలు చేపట్టాలని విజ్ఞప్తిచేశారు .ప్రధానంగ భూసమస్యలపైనే తాను దృష్టి మరల్చుతానని ఏమైన వుంటే తమ దృష్టికి తీసుకురావాలని తహసిల్‌దార్ వారికి సూసి ంచారు. ఈకార్యక్రమం లో నేతలు మాదిరెడ్డి సుబ్బారెడ్డి తదితరులు వున్నారు.

## ఉలవపాడులో హర్ ఘర్ తిరంగ్



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఉలవపాడు జీవీఎస్ఎం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హర్ ఘర్ తిరంగ్ సోమవారం నాడు కళాశాల ఉన్నత విద్యా కమీషనర్ ఆదేశాల మేరకు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా కళాశాలలో ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీల్ సుధారాణి అధ్యక్షతన వక్తృత్వ మరియు వ్యాస రచన పోటీలు నిర్వహించారు. ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ సీహెచ్ మాణిక్యం రావు, అర్థశాస్త్ర అధ్యాపకులు డాక్టర్ ఎం.బాబురావు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉచిత పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ ఎమ్మెల్యే



**ఉలవపాడు, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఉలవపాడులోని జీవీఎస్ఎం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 140 మంది విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరుపున ఉచితంగా పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొని విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగ్‌లు పంపిణీ చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఒక్కో విద్యార్థికి 12 నోట్ పుస్తకాలు, ఒక బ్యాగ్ చొప్పున అందించారు. హేచరీస్ యజమానుల ఆధ్వర్యంలో కాలేజీ విద్యార్థులకు ఉచితంగా మధ్యాహ్న భోజనం ఏర్పాటు, ఆ కార్యక్రమాన్ని కూడా ఎమ్మెల్యే నాగేశ్వరరావు ప్రారంభించి హేచరీస్ యజమానులను అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వంలో సగం విద్యా సంవత్సరం పూర్తయ్యాక విద్యార్థులకు పుస్తకాలు ఇచ్చేవారని, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ప్రత్యేక చొరువతో, విద్యాసంవత్సరం ప్రారంభంలోనే పుస్తకాలు అందించడం సంతోషమన్నారు. తల్లిదండ్రులు ఎంతగా కష్టపడుతున్నారో ప్రతి విద్యార్థి తెలుసుకొని, వారి ఆశయాలు కలలు ఫలించేలా చదివి, మంచి భవిష్యత్తు సంపాదించుకోవాలని ఎమ్మెల్యే విద్యార్థులకు సూచించారు. నియోజకవర్గంలోని అన్ని కాలేజీలు, హైస్కూళ్లలో అత్యధిక మార్కులు సాధించిన మొదటి ముగ్గురు విద్యార్థులకు ప్రతి ఏటా ప్రోత్సాహక బహుమతులు సొంతంగా అందజేస్తానని ఎమ్మెల్యే ప్రకటించారు. కాలేజీ ఆవరణలో పిచ్చి మొక్కలు విపరీతంగా పెరిగి పాములు, తేళ్లు చేరుతున్నాయని ఉపాధ్యాయులు తెలపడంతో వెంటనే సమస్య పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అంతకముందు ఎమ్మెల్యేని కాలేజీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాలేజీ ప్రిన్సిపాల్ గోపిచంద్ ప్రకాష్, ఎంఈఓ రమణయ్య, ఉన్నత పాఠశాల హెచ్ఎం శివనాగేశ్వరరావు, సంధ్యా, హేచరీస్ నిర్వాహకులు సుబ్బాజి, పలువురు టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర సహకార బ్యాంక్‌ను తనిఖీ చేసిన సిఇఒ



**అనుమసముద్రంపేట, ఆగస్ట్12, ప్రభాతవార్త :** మండల కేంద్రమైన ఏఎస్‌పేటలోని జిల్లా కేంద్ర సహకార బ్యాంక్‌ను జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ సిఇఒ శ్రీనివాసరావ్ సోమవారం తనిఖీ చేశారు. ఈసందర్భంగా బ్యాంకులోని లాకర్లను పరిశీలించి రికార్డులను తనిఖీ చేశారు. బ్యాంకు సేవలు గురించి ఖాతాదారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడు తూ ఏఎస్‌పేట సహకార బ్యాంక్ పరిధిలో ఇప్పటివరకు వివిధరకాల రుణాలు ఏడు కోట్ల మేర అందజేశారన్నారు. సుమారు మూడుకోట్ల వరకు డిపాజిట్లు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. తమ బ్యాంక్ ద్వారా వ్యవసాయదారులకు పంట రుణాలు, దీర్ఘకాలిక రుణాలు , బంగారు ఆభరణాలపై రుణాలు, విద్యారుణాలు తదితర రుణాలు అందజేస్తున్నట్లు తెలిపారు. డిపాజిట్ ద్వారా 11శాతం అధికంగా వడ్డీ లభిస్తుందన్నారు. చేతివృత్తుల పనికి సంబంధించి విశ్వధర్మయోజనా పథకం కేంద్ర ప్రభుత్వం నుండి సబ్సిడీ , సోలార్‌ప్రాజెక్ట్‌కు రుణాలు అందజేశామన్నారు. మొబైల్ బ్యాంకింగ్ ఫెసిలిటి ఉందన్నారు. త్వరలో యుపిఐ పే మెంట్ లను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా తొలిసారిగా తమ బ్యాంకు నుండి కారులోను అందజేస్తామన్నారు. బ్యాంకు నుండి విరివిగా రుణాలు అందజేస్తామని తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించాలని సూచించారు. బ్యాంక్ మేనేజర్ సుబ్బారెడ్డి , సిబ్బంది పాల్గొన్నారు.

## హర్‌ఘర్ తిరంగా కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**ఇందుకూరుపేట, ఆగష్టు 12, ప్రభాతవార్త :** ఇందుకూరుపేట మండలం కొత్తూరు గ్రామంలో బీజేపీ జిల్లా అధ్యక్షులు శ్రీపా వంశీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు మత్స్యకార జిల్లా అధ్యక్షులు గాంధీ, జిల్లా కార్యవర్గ సభ్యులు కైలాసం శ్రీనివాసులురెడ్డి ఆధ్వర్యంలో హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై 12,13,14,15వ తేదీల్లో జాతీయ జెండా ఎగురస్తారు. ప్రజలు భాగ స్వామ్యమై హర్‌ఘర్ తిరంగా కార్యక్రమం జయప్రదం చేయాలని కోరారు. అనంతరం స్వాతంత్ర్య సమరయోధుడు గాంధీజీ విగ్రహం వద్ద స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. అవినాష్‌రెడ్డి, పరందామ య్య, శరత్, వెంకయ్య, వెంకటశేషయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకుపోయినందున జరిగిన నీటి నష్టం 700 కోట్లు



**నెల్లూరు, ఆగస్టు 12, ప్రభాతవార్త** తుంగభద్ర డ్యాం గేటు కొట్టుకుపోయినందున నీటి నష్టం 700 కోట్లు జరిగిందని, ప్రాజెక్టుల యాజమాన్య నిర్వహణ లేనందున ఈ దుస్థితి ఏర్పడిందని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ మిడతల రమేష్ తెలుగు గంగ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఎన్‌టిపి నాగశేషకు వినతి పత్రం సమర్పించారు. రాష్ట్రంలోని అన్ని ప్రాజెక్టులలో మెయింటెనెన్స్ విస్మరించినందున అవి ప్రమాదకర స్థితిలోనే ఉన్నాయి. ఇప్పటికీ పలు ప్రాజెక్టులలో స్టాప్ లాక్ గేట్లు లేవు. అత్యవసర సమయంలో గ్యానెట్రీ క్రేన్ పనిచేయడం లేదు. నెల్లూరు జిల్లాలోనూ కండలేరు డ్యాము సోమశిల డ్యాములా గేట్లు నియంత్రణలో లేవు. గ్రానెట్రీ క్రేన్‌లు పనిచేయవని సంవత్సరాల తరబడి సాధారణ మరమ్మత్తులకు నోచుకోని కారణంగా ఒక్కొక్క డ్యామ్‌లో గేట్లు కొట్టుకుపోవడం జరిగుతుంది. తాజాగా తుంగభద్రా డ్యాం 19వ గేట్ కొట్టుకొని పోవడం జరిగింది. నాగార్జున సాగర్‌లో కుడి కాలువ 9వ నెంబర్ గేట్ కొట్టుకుపోవడం పులిచింత ప్రాజెక్టు గేటు కొట్టుకుపోవడం అన్నమయ్య డ్యాం కొట్టుకుపోవడం లాంటి దురదృష్టకర సంఘటనలు జరిగాయి. జరిగిన గత ఐదు ఏళ్లలో మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయకపోవడం ప్రభుత్వాలకి ప్రాజెక్టుల పట్ల నిర్లక్ష్య వైఖరి స్పష్టమవుతుందన్నారు. 2009 సంవత్సరంలో నేషనల్ డ్యామ్ సెఫ్టీ అధికారులు శ్రీశైలం డ్యాం డౌన్ స్ట్రీమ్‌లో ప్లంజి పూల్ దెబ్బతిని లోతైన గుంట పడింది. ఈ గుంటను పూడ్చివేయక పోతే భవిష్యత్తులో ఫంజిపూలు గుంటలోతు పెరిగి శ్రీశైలం డ్యాం ఫౌండేషన్‌కి ప్రమాదమని హెచ్చరించారు. సోమశిల డ్యామ్ స్ట్రీమ్‌లో దెబ్బతిన్న ఆప్రాన్ డ్యామ్ గేట్లు పట్ల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుంది. కండలేరు డ్యామ్ గేట్లు మోరాయించి ఉన్నాయి. కండలేరు డ్యామ్ మట్టి కట్ట పై విచ్చలవిడిగా చెట్లు పెరిగి మట్టికట్టను ప్రమాదకర స్థితికి తెస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని జలశయాలలో రోప్స్ చైన్ లింకులు ప్రతి సీజన్‌లో మారుస్తూ ఉండాలి. వీటికి నిధులు లేక అధికారులు మరమత్తులు చేయలేకపోతున్నారు. ప్రభుత్వ అధికారులు పాలకులు నిర్లక్ష్యం వలన లక్షల కోట్లు పెట్టుబడి పెట్టి డ్యాములు కట్టినప్పుడు వాటిని భద్రపరచడం రక్షణ చర్యలు కోసం మెయింటెనెన్స్ కొరకు కనీసం సిబ్బంది నియామకం కూడా చేయకపోవడం వలనడ్యాములు పటిష్టత కోల్పోతున్నాయి. తుంగభద్ర డ్యామ్ గేట్ తిరిగి 65 టీఎంసీలు కడలిపాలు అవుతున్నాయి. అంటే 700 కోట్ల రూపాయిల నీటిని వృధా చేస్తున్నామని ప్రభుత్వాలు గుర్తించాలి. ఇప్పటికైనా వెంటనే రాష్ట్రంలోని అన్ని డ్యాములకు సాధారణ మెయింటెనెన్స్ కోసం నిధులు విడుదల చేయాలని బిజెపి డిమాండ్ చేస్తుంది.